# ప్రజా తపన

prajathapana.com

News that matters




సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానం గా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 120 శనివారం 24 జూన్ 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


## రాష్ట్ర వ్యాప్తంగా ‘జగనన్న సురక్ష’

**లాంచనంగా ప్రారభించిన సీఎం జగన్**

**రాష్ట్ర వ్యాప్తంగా 15,004 సచివాలయాల్లో**

**‘జగనన్న సురక్ష’ కింద ప్రజలకు అవసరమైన కీలక పత్రాలను సేవా రుసుము లేకుండా అందించనున్న రాష్ట్ర ప్రభుత్వం**

**నేటి నుంచి (జూన్ 24) ప్రతి గడపకు వలంటీర్లు..**

**జులై 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక క్యాంపులు**

**అర్హులైన ఏ ఒక్కరూ లబ్ధి పొందకుండా మిగిలరాదన్నదే లక్ష్యం**

**ప్రజల గడప వద్దకే ప్రభుత్వ సేవలందిస్తూ**

**సచివాలయ శాఖ ప్రత్యేక కార్యాచరణ**

**తాడేపల్లి**



అర్హులైన ఏ ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అందకుండా పోరాదన్న లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మరో ప్రతిష్టాత్మక కార్యక్రమానికి నాంది పలికింది. అర్హత ఉన్నా కేవలం ధృవపత్రాలు లేవన్న కారణంతో లబ్ధి పొందలేని ప్రజలకు సాంత్వన అందిస్తూ ప్రజలకు ఖచ్చితంగా అవసరమయ్యే కీలక ధృవపత్రాలను అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రతి ఇంట్లోని ప్రభుత్వ సేవలకు సంబంధించి చిన్న సమస్యను కూడా ప్రభుత్వ స్థాయిలో పరిష్కరించాలన్న చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు సీఎం జగన్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జులై 1 వ తేది నుంచి 30 రోజుల పాటు అమలయ్యే “జగనన్న సురక్ష” క్యాంపుల ఏర్పాటు కార్యక్రమాన్ని సీఎం జగన్ తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం వేదికగా శుక్రవారం నాడు

02

## ప్రపంచవ్యాప్తమైన ఇండో అమెరికన్ సంస్కృతి

**న్యూయార్క్:**



అగ్రరాజ్యం అమెరికాలో కాంగ్రెస్ ఉభయసభలను ఉద్దేశించి ప్రధానమంత్రి మోదీ చేసిన ప్రసంగం అందర్నీ మంత్రముగ్ధులను చేసింది. ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలు ప్రస్తావిస్తూనే వాటికి పరిష్కారాలను కూడా చెప్పారు మోదీ. అదే టైంలో అమెరికా, భారత్ మధ్య ఉన్న బంధాన్ని ప్రస్తావించారు. ఈ జోడీ ప్రపంచానికి ఎలా సహాయపడగలదో వివరించారు. అమెరికా కాంగ్రెస్‌లో ఉభయ సభలను ఉద్దేశించి మోదీ చేసిన ప్రసంగం సుమారు గంటపాటు సాగింది. 2016లో చేసిన ప్రసంగం కంటే ఇది చాలా ఎక్కువ. అప్పట్లో 45 నిమిషాలు మాత్రమే మాట్లాడారు మోదీ. ప్రపంచం ఎదుర్కొంటున్న చాలా అంశాలను తన స్పీచ్‌లో ప్రధాని ప్రస్తావించారు. చాలా సార్లు మోదీ ప్రసంగానికి అమెరికా ఉపాధ్యక్షురాలు కమల్ హారిస్ సహా కాంగ్రెస్ సభ్యులు లేచి నిలబడి చప్పట్లతో ప్రశంసించారు. సమానత్వ స్ఫూర్తితోనే అమెరికా పునాదులు ఏర్పడ్డాయని చరిత్ర చూస్తే అర్థమవుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అందరిని దగ్గరికి చేరుకున్నారు. అమెరికా డ్రీమ్స్‌లో వారిని భాగస్వాములను చేశారు. భారత్ సంతతి లక్షల మంది ఇక్కడ నివశిస్తున్నారు. వారిలో కొందరు ఈ ఛాంబర్‌లో గర్వంగా కూర్చొగలిగారు. నా వెనుక చరిత్ర సృష్టించిన వ్యక్తి ఉన్నారు. అని మోదీ అభిప్రాయపడ్డారు. సమోసా కాకస్ ఇప్పుడు చాలా మందికి ఇష్టమైన వంటకంగా మారిందని నాకు తెలిసింది. భారతీయ వంటకాల వైవిధ్యం కూడా విస్తరిస్తోందని ఆశిస్తున్నాను. అని మోదీ అన్నారు. “ఒత్తిడి అధిగమించడానికి , విధానాల రూకల్పనకు చేయాల్సిన సంఘర్షణ నాకు తెలుసు. ఐడియాలు,

02



## ఢిల్లీకి కేటీఆర్ షాతో భేటీ

**న్యూఢిల్లీ :**

రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కే తారకరామారావు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఆయన ఢిల్లీకి వెళ్లనున్నారు. వివిధ ప్రాజెక్టులు, పథకాలు, అభివృద్ధి అంశాల్లో అందించాల్సిన సాయంపై కేంద్ర మంత్రులతో భేటీ కానున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిదేళ్లుగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రం నుంచి మద్దతు కోరుతోంది. అయితే బీజేపీ ప్రభుత్వం మాత్రం అనేక అంశాల పట్ల నిర్లక్ష్యం ధోరణి ప్రదర్శిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తేవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా మంత్రి కేటీఆర్ ఢిల్లీలో పర్యటించనున్నారు. పలువురు కేంద్ర మంత్రులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ డిమాండ్లను ఆయన గట్టిగా వినిపించనున్నారు.
హైదరాబాద్‌లో ట్రాఫిక్ నిర్వహణ కోసం ఎస్

02

## దిగొస్తున్న బంగారం ధరలు

**ముంబై :**



మీరు గోల్డ్ ఇప్పుడు కొనాలనుకుంటున్నారా? అయితే సరైన సమయమే.. ఇటీవల రికార్డు స్థాయిలకు చేరిన బంగారం, వెండి ధరలు ఇప్పుడు వరుసగా తగ్గుకుంటూ వస్తున్నాయి. మళ్లీ సామాన్యులు కొనేందుకు అందుబాటులోకి వస్తున్నాయి. అంతర్జాతీయంగా వడ్డీ రేట్లు గరిష్ట స్థాయిలో ఉండటం.. యూఎస్ ఫెడ్ కూడా ఈ ఏడాది మరో రెండు సార్లు వడ్డీ రేట్లను పెంచుతామని సంకేతాలు ఇవ్వడం కారణంగా అక్కడ బాండ్ ఈల్డ్స్, డాలర్‌కు గిరాకీ పెరిగి బంగారం విలువ పడిపోతుంది. ఇది రానున్న రోజుల్లో మరింత కిందికి చేరే అవకాశాలు ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం ఇంటర్నేషనల్ మార్కెట్లో స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు 1915 డాలర్లకు దిగొచ్చింది. ఇక వెండి కూడా

02

## గ్రూప్ 1 పై అశ్రద్ధ ఎందుకు

### హైకోర్టు ప్రశ్న

**హైదరాబాద్ :**



గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దు చేయాలన్న పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. అభ్యర్థుల బయోమెట్రిక్ సేకరించకపోవడం, ఓఎంఆర్ షీటుపై హాల్‌టికెట్, ఫొటో లేకపోవడం అనుమానాస్పదంగా ఉందని పిటిషనర్లు కోర్టు దృష్టికి తెచ్చారు. ఓఎంఆర్ షీటుపై హాల్‌టికెట్ నంబర్, ఫొటో ఎందుకు లేవని,

02

## శ్రీవాణి ట్రస్టుపై శ్వేతపత్రం

**తిరుమల**



తిరుమలో శ్రీవాణి ట్రస్టుపై వస్తున్న ఆరోపణలను ఖండిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం శ్వేతపత్రాన్ని విడుదల చేసింది.శ్రీవాణి ట్రస్టు ద్వారా వచ్చిన నిధుల డిపాజిట్లు, కొత్త ఆలయాల నిర్మాణం, పురాతన ఆలయాల జీర్ణోద్ధరణకు ఖర్చు చేసిన వివరాలను టిటిడి చైర్మన్ సుబ్బారెడ్డి ప్రకటించారు.మే 31, 2023 వరకు శ్రీవాణి ట్రస్టుకు 861 కోట్ల నిధులు వచ్చాయని,వివిధ బ్యాంకుల్లో 602.60 కోట్ల డిపాజిట్లు ఉన్నాయని తెలిపారు.ఎస్ బీ ఖాతా కింద ప్రతిరోజూ వచ్చే నగదు 139 కోట్లు వివిధ బ్యాంకుల్లో ఉన్నాయని ,దేవాలయాల నిర్మాణం, పురాతన ఆలయాల పునర్నిర్మాణానికి ఇప్పటి వరకూ 120.24 కోట్లు ఖర్చు చేసినట్లు టిటిడి

02

## 2024 సార్వత్రిక ఎన్నికల్లో కలిసి పోరాడతాం

**ఐక్యతా రాగం వినిపించిన విపక్ష నేతలు**

**పట్నా:**



2024 సార్వత్రిక ఎన్నికల్లో భాజపాను ఎదుర్కొనే లక్ష్యంతో బిహార్ రాజధాని పట్నా వేదికగా జరిగిన విపక్షాల భేటీ ముగిసింది. అనంతరం విపక్ష నేతలు మీడియాతో మాట్లాడుతూ.. 2024 సార్వత్రిక ఎన్నికల్లో తాము కలిసికట్టుగా పోరాడేందుకు అన్ని పార్టీల నేతలు అంగీకరించినట్లు వెల్లడించారు. తమ మధ్య ఎంతో సానుకూల చర్చ జరిగిందని తెలిపారు. అలాగే భవిష్యత్తు కార్యాచరణ నిమిత్తం తదుపరి సమావేశం

02

# రాష్ట్ర వ్యాప్తంగా 'జగనన్న సురక్ష'

(మొదటిపేజీ తరువాయి)




లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వలంటీర్లు ప్రతి గడపకు వెళ్లి జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. తద్వారా లబ్ధిదారులకు పొరపాటున ఎక్కడైనా, ఎవరికైనా పథకాలు అందకుండా మిగిలిపోయి ఉంటే ఆ అర్హులకు కూడా మంచి చేయడమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పథకాలు, సేవలు అందించడం కోసం జల్లెడ పట్టి మరీ అర్హులను గుర్తించి పథకాలతో పాటు వారికి కావల్సిన కీలక ధృవపత్రాలను సేవారుసం లేకుండా అందజేస్తారని వివరించారు. గత టీడీపీ పాలనలో ప్రభుత్వానికి సంబంధించి ఏ పని కావాలన్నా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ లంచాలు ఇచ్చుకునే పరిస్థితి ఉండేదని సీఎం జగన్ విమర్శించారు. కానీ నాలుగేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో ఈ పరిస్థితిని పూర్తిగా మార్చి వేసినట్లు పేర్కొన్నారు. పెన్షన్ కావాలన్నా.. రేషన్ కావాలన్నా నేరుగా ఇంటికే తీసుకువచ్చే గొప్ప వాలంటీర్ వ్యవస్థను తెచ్చి గ్రామ సుపరిపాలనకు పునాదులు వేసామని పేర్కొన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపే ఏపీలో పాలనాగతిని మార్చేసామని సీఎం జగన్ పేర్కొన్నారు.

# ప్రపంచవ్యాప్తమైన ఇండో అమెరికన్ సంస్కృతి

(మొదటిపేజీ తరువాయి)

ఐడియాలజీలపై చర్చలను నేను అర్థం చేసుకోగలను. కానీ ప్రపంచంలోని రెండు గొప్ప ప్రజాస్వామ్య దేశాలైన భారత్, అమెరికా మధ్య బంధాన్ని బలోపేతం చేసేందుకు మీరంతా కలిసి రావడం సంతోషంగా ఉంది. దేశంలో విధానాల రూపకల్పన చేసేటప్పుడు కచ్చితంగా డిస్కషన్స్ ఉండాలి. కానీ దేశం కోసం మాట్లాడేటప్పుడు ఒక్కటిగా కలిసి రావాలి అని మోదీ అన్నారు. యావత్ మానవాళికి ప్రమాదకరంగా మారిన ఉగ్రవాదాన్ని తుదముట్టించడంలో అయితే, కానీ అనే పదాలకు తావులేదన్నారు ప్రధానమంత్రి నరేంద్రమోదీ. యూఎస్ కాంగ్రెస్‌లో మాట్లాడిన మోదీ.. ఇపరోక్షంగా పాకిస్తాన్‌ను టార్గెట్ చేశారు. అమెరికా కాంగ్రెస్ ఉభయ సభలను ఉద్దేశించి గురువారం ప్రసంగించిన ప్రధాని మోదీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 9/11 ఘటన జరిగి రెండు దశాబ్ధాలు అయింది. ముంబైయిలో 26/11 దుర్ఘటన జరిగి పదేళ్లు దాటింది. ఇప్పటికి కూడా ఉగ్రవాదం యావత్ ప్రపంచానికి ప్రమాదకరంగానే ఉంది అని మోదీ అన్నారు. ఇదే భావజాలంతో చాలా సంస్థలు, చాలా వేదికలు ఉండవచ్చు. కానీ అందరి ఉద్దేశం మాత్రం ఒక్కటే. ఉగ్రవాదం మానవాళికి ప్రథమ శత్రువు. దీనిపై పోరాటం చేయడంలో అయితే, కానీ పదాలకు చోటు లేదు- ప్రధానమంత్రి మోదీ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న, వారికి సహాయపడుతున్న శక్తులపై ఒత్తిడి తీసుకురావాలి అని అన్నారు. ఈ కామెంట్స్ చేస్తున్న టైంలో ఛాంబర్స్‌లో కూర్చొని ఉన్న భారతీయులు మోదీ మోదీ అంటూ గట్టిగా నినాదాలు చేశారు. దేశాలన్నీ ఐక్యరాజ్యసమితి చార్టర్ సూత్రాల పట్ల గౌరవం, వివాదాలను శాంతియుతంగా పరిష్కరించడం, సార్వభౌమాధికారాన్ని గౌరవించడంపై ప్రపంచ క్రమం ఆధారపడి ఉందని అన్నారు మోదీ. ఈ కామెంట్ చైనాను పరోక్షంగా టార్గెట్ చేశారు.

# గ్రూప్ 1 పై అశ్రద్ధ ఎందుకు

(మొదటిపేజీ తరువాయి)

అభ్యర్థుల బయోమెట్రిక్ ఎందుకు సేకరించలేదని టీఎస్‌పీఎస్సీని హైకోర్టు ప్రశ్నించింది. అక్టోబరులో చేసినవన్నీ రెండోసారి ఎందుకు చేయలేదు, పరీక్షల్లో అక్రమాల నిరోధించడంలో కీలకమైన అంశాలను ఎందుకు విస్మరించారని ధర్మాసనం అడిగింది. పరీక్షల ఏర్పాట్లు ఎలా చేయాలన్నది టీఎస్‌పీఎస్సీ విచక్షణ అధికారమన్న కమిషన్ తరఫు న్యాయవాది.. బయోమెట్రిక్, ఓఎంఆర్‌పై ఫోటోకు సుమారు రూ.1.50 కోట్లు ఖర్చవుతోందని తెలిపారు. పరీక్షల ఏర్పాటు ఎలా చేయాలన్నది టీఎస్‌పీఎస్సీ విచక్షణాధికారమని కోర్టుకు వివరించారు. అనుభవం, నైపుణ్యంతో కమిషన్ తగిన ఏర్పాట్లు చేసిందన్నారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను దాదాపు 3.80 లక్షల మంది అభ్యర్థులు రాయగా, అందులో కేవలం ముగ్గురు మాత్రమే పిటిషన్ వేశారని, మిగతా వారెవరూ అభ్యంతరాలు చెప్పలేదని టీఎస్‌పీఎస్సీ వాదించింది. పరీక్షలో ఎలాంటి అక్రమాలు జరగకుండా అన్ని ఏర్పాట్లు జరిగాయని, ఆధార్, పాన్ వంటి గుర్తింపు కార్డుల ద్వారా ఇన్విజిలేటర్లు అభ్యర్థులను ధ్రువీకరించుకొని పరీక్షను నిర్వహించారని కోర్టుకు టీఎస్‌పీఎస్‌సీ వివరించింది. పరీక్ష నిర్వహణ విషయంలో ఖర్చులు ముఖ్యం కాదని, పరీక్ష పారదర్శకంగా జరిగేందుకు తగిన ఏర్పాట్లు చేయడం టీఎస్‌పీఎస్సీ బాధ్యత అని ఈ సందర్భంగా ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. పరీక్ష నిర్వహణకోసం అభ్యర్థుల నుంచి ఫీజు తీసుకున్నారు కదా? అని ప్రశ్నించింది. పరీక్షల్లో అక్రమాలను నిరోధించేందుకు ఒకరి బదులు మరొకరు రాయకుండా ఉండేందుకు బయోమెట్రిక్, ఫోటో, హాల్‌టికెట్ నెంబర్ వంటి కీలక అంశాలు అవసరం కదా అని పేర్కొంది. అలాంటి వాటిని విస్మరిస్తే ఎలాని పేర్కొంది. వీటన్నింటిపై 3 వారాల్లో కౌంటరు దాఖలు చేయాలని టీఎస్‌పీఎస్సీకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తెలంగాణలో జూన్ 11న నిర్వహించిన 'గ్రూప్-1' ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించేలా ఆదేశించాలంటూ బుధవారం(జూన్ 21) హైకోర్టులో పిటిషన్ దాఖలైన సంగతి తెలిసిందే. ఆదిలాబాద్‌కు చెందిన బి.ప్రశాంత్ మరో ఇద్దరు అభ్యర్థులు ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై గురువారం(జూన్ 22) విచారణ జరిగే అవకాశం ఉంది. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షపై స్టే ఇచ్చేందుకు తెలంగాణ హైకోర్టు గతంలోనే నిరాకరించిన సంగతి తెలిసిందే. తాజాగా పరీక్ష ముగిసిన తర్వాత తొలిసారి పిటిషన్ నమోదైంది."అభ్యర్థుల బయోమెట్రిక్ తీసుకోకుండా జూన్ 11న పరీక్షలు నిర్వహించారు. ఓఎంఆర్ షీట్‌లో హాల్‌టికెట్ నంబరు కూడా లేదు. అలాంటి ఓఎంఆర్ షీట్ ఎవరికి ఏది ఇచ్చారో గుర్తించడం కష్టం. వాటిని తారుమారు చేయడానికి ఆస్కారాలున్నాయి. పరీక్షల నిర్వహణలో అనుసరించిన విధానం సరిగాలేదు. గతంలో ప్రశ్న పత్రాలు లీకై రద్దవగా మరోసారి ఏదో నిర్వహించాలన్నట్లుగా నిర్వహించడం సరికాదు. పరీక్షలను రద్దు చేయాలని కోరుతూ జూన్ 13న వినతి పత్రం ఇచ్చినా టీఎస్‌పీఎస్సీ కనీసం సమాధానం ఇవ్వలేదు" అని పిటిషన్‌లో పేర్కొన్నారు.తెలంగాణలో గ్రూప్-1 పోస్టుల భర్తీకి జూన్ 11న నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు గ్రూప-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించారు. అయితే పరీక్ష ప్రారంభమయ్యే సమయానికి 15 నిమిషాల ముందునుంచే పరీక్ష కేంద్రాల వద్ద గేట్లు మూసివేశారు. పరీక్షకు ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులను తిరిగి వెనక్కి పంపారు. ఈ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 61.16 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. గ్రూప్-1 పోస్టుల భర్తీకి మొత్తం 3.80 లక్షల మందికి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. 2,32,457 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. రాష్ట్రంలో 501 గ్రూప్-1 పోస్టుల భర్తీకి జూన్ 11న మొత్తం 994 పరీక్ష కేంద్రాల్లో ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించారు. ప్రశ్న పత్రం లీకేజీ కారణంగా గతేడాది అక్టోబర్ 16న జరిగిన గ్రూప్-1 పరీక్షను రద్దు చేయడంతో మళ్లీ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పరీక్ష కోసం 994 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. గతంలో జరిగిన లోటుపాట్లు, గందరగోళం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.

# దిగొస్తున్న బంగారం ధరలు

(మొదటిపేజీ తరువాయి)

భారీగా పడిపోయింది. కొద్దిరోజుల కిందటి వరకు 25 డాలర్ల పైన ట్రేడ్ కాగా.. ఇప్పుడు స్పాట్ సిల్వర్ ఔన్సుకు 22.20 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇంటర్నేషనల్ మార్కెట్లో గోల్డ్ రేట్లు పడుతున్న క్రమంలోనే దేశీయంగా కూడా భారీగా దిగొస్తున్నాయి. హైదరాబాద్‌లో బంగారం ధర వరుసగా పడుతుంది. ఇవాళ 22 క్యారెట్లకు చెందిన బంగారం రేటు రూ. 200 పడిపోయి ప్రస్తుతం 10 గ్రాములకు రూ. 54,500 వద్ద కొనసాగుతోంది. మరోవైపు 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.220 పడిపోయి 10 గ్రాములకు రూ. 59,450 మార్కుకు చేరింది. వరుసగా 6 రోజులుగా బంగారం ధర పెరగలేదు. ఈ క్రమంలో సుమారు రూ.700 వరకు రేటు తగ్గింది. హైదరాబాద్‌తో పాటే దిల్లీ మార్కెట్లో కూడా బంగారం రేటు దిగొచ్చింది. ఇక్కడ 22 క్యారెట్లకు చెందిన తులం బంగారం ధర రూ.200 తగ్గి ప్రస్తుతం 10 గ్రాములకు రూ.54,650 వద్ద ట్రేడవుతోంది. మరోవైపు 24 క్యారెట్స్ గోల్డ్ రేటు రూ.220 పడిపోగా తులానికి ఇప్పుడు రూ.59,600 వద్ద ఉందిఇక వెండి రేట్ల పరంగా చూస్తే దిల్లీలో రెండు రోజుల వ్యవధిలో రూ.2000 పతనమైంది. వరుసగా రూ.1000 చొప్పున తగ్గింది. దీంతో కేజీ సిల్వర్ రేటు దేశ రాజధానిలో రూ. 72000 వద్ద ఉంది. ఇక హైదరాబాద్‌లో తాజాగా కిలో వెండి ధర రూ.1500 పడిపోయింది. 3 రోజుల్లోనే ఏకంగా రూ.4000 పడిపోవడం విశేషం. దీంతో ఇప్పుడు హైదరాబాద్ మార్కెట్లో కిలో వెండి రేటు రూ.75000 వద్ద కొనసాగుతోంది. ఇక బంగారం, వెండి ధరలు ప్రాంతాలను బట్టి హెచ్చుతగ్గులు కనిపిస్తుంటాయి. స్థానిక పన్నుల్లో మార్పులు ఇందుకు కారణంగా చెప్పొచ్చు

# ఢిల్లీకి కేటీఆర్-షాతో భేటీ

(మొదటిపేజీ తరువాయి)

ఎస్ఆర్‌డీపీలో భాగంగా తలపెట్టిన సాయి వేల నిర్మాణానికి కంటోన్మెంట్ భూములు కావాలని రాష్ట్ర ప్రభుత్వం రక్షణ శాఖను కోరుతోంది. ఈ విషయంలో ఇప్పటి వరకు కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలో మంత్రి కేటీఆర్ నేరుగా రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను కలిసి కంటోన్మెంట్ భూముల అంశాన్ని ప్రస్తావించనున్నారు. రసూల్‌పురా వద్ద చేపట్టిన రోడ్డు అభివృద్ధి పనులకు హోంశాఖ ఆధ్వర్యంలో భూమి అవసరం. ఇందుకు అవసరమైన సహకారంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసే అవకాశం ఉంది. వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయంపై కేంద్రం నిర్ణయం తీసుకోలేదు. ఈ అంశంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా లేదా వీకే సింగ్‌తో సమావేశమై స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని కోరే అవకాశం ఉంది. పట్టణాభివృద్ధి శాఖకు సంబంధించిన పలు అంశాలపై కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీతో ఆయన సమావేశం కానున్నారు. హైదరాబాద్‌లో మెట్రో పరిధిని పొడిగించాలని ఇప్పటికే పలుమార్లు కేంద్రానికి విజ్ఞప్తి చేసినా స్పందించలేదు. హర్దీప్‌సింగ్‌పురితో భేటీలో ఈ విషయమై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. వీటితో పాటు రాష్ట్రానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఇతర అంశాలపై ఆయా శాఖల కేంద్ర మంత్రులతో మంత్రి కేటీఆర్ భేటీ కానున్నట్లు సమాచారం. పెండింగ్ సమస్యలపై కేంద్రం నుంచి స్పష్టమైన ప్రకటన, హామీ రాకపోతే.. మోడీ సర్కార్ తీరును ఎండగట్టాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. తిరిగి వచ్చిన తర్వాత రాష్ట్రాభివృద్ధికి కేంద్రం చేస్తున్న అడ్డంకులను ప్రజలకు వివరించి బీజేపీ నిజస్వరూపాన్ని బయటపెట్టేందుకు ప్లాన్ వేసినట్లు తెలిసింది.

# 2024 సార్వత్రిక ఎన్నికల్లో కలిసి పోరాడతాం

(మొదటిపేజీ తరువాయి)

శిమ్లాలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు.
సుమారు 15 ప్రతిపక్ష పార్టీలు శుక్రవారం నాలుగు గంటల పాటు సుదీర్ఘ చర్చ జరిపాయి. ఈ సమావేశానికి బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ ఆతిథ్యం ఇచ్చారు. భేటీ అనంతరం చర్చించిన అంశాలను మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా నేతలంతా ఐక్యతారాగం వినిపించారు. 'సార్వత్రిక ఎన్నికల్లో కలిసి పోటీచేసేందుకు అన్ని పార్టీలు అంగీకరించాయి. దీనికి సంబంధించి స్పష్టత కోసం వచ్చే నెల శిమ్లాలో మరో సమావేశం నిర్వహించనున్నాం. సీట్ల పంపకాలు, పార్టీల వారీగా విభజన వంటి అంశాలపై తదుపరి సమావేశంలో నిర్ణయం తీసుకుంటాం'అని నీతీశ్ కుమార్ అన్నారు. శిమ్లా సమావేశం జులై 10 లేక 12వ తేదీలో ఉండొచ్చని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు. 'మేం భాజపాను గద్దె దించేందుకు నిర్ణయించుకున్నాం. కేంద్రంలో తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామనే విశ్వాసంతో ఉన్నాం' అని తెలిపారు. 'మా మధ్య కొన్ని విభేదాలు ఉండొచ్చు. మా భావ జాలాన్ని కాపాడుకోవడానికి..ఆ అభిప్రాయభేదాలను పక్కన పెట్టి పోరాడేందుకు నిర్ణయించుకున్నాం. భాజపా దాడులను ఐక్యంగా ఎదుర్కొంటాం'అని రాహుల్ వెల్లడించారు. తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ మాట్లాడుతూ.. పట్నాలో మొదలైంది ప్రజా ఉద్యమం అవుతుందని వ్యాఖ్యానించారు. అత్యయిక పరిస్థితి వేళ బిహార్‌లో మొదలైన జేపీ ఉద్యమాన్ని ఉద్దేశించి ఈ మాట అన్నారు.
ఇదిలా ఉంటే.. భేటీలో భాగంగా మమత.. బెంగాల్‌లో కాంగ్రెస్ వ్యవహరిస్తోన్న తీరును ఎండగట్టారు. 'ప్రతి ఒక్కరు విశాల హృదయంతో వ్యవహరించాలి. మనమధ్య కుమ్ములాటలు ఉంటే మధ్యలో భాజపా లబ్ధి పొందుతుంది' అని అన్నట్లు సమాచారం. ఒకవైపు ఈ సమావేశం జరుగుతుంటే.. కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌధరీ.. తృణమూల్‌ను దొంగల పార్టీ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.
ఇదిలా ఉంటే.. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మాత్రం భేటీ అనంతరం మీడియా సమావేశానికి హాజరుకాకుండానే వెళ్లిపోయారు. సమాయాభావం వల్లే ఆయన వెళ్లాల్సి వచ్చిందని నీతీశ్ వెల్లడించారు.

# శ్రీవాణి ట్రస్టుపై శ్వేతపత్రం

(మొదటిపేజీ తరువాయి)

వెల్లడించింది. ఏపీతో సహా కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాలలో 127 ప్రాచీన ఆలయాల పునరుద్ధరణకు 139 కోట్లు కేటాయించినట్లు టిటిడి చైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు. అలాగే భజన మందిరాలు, ఎస్సీ, ట్రైబల్ ప్రాంతాల్లో 2,273 ఆలయాల నిర్మాణాలకు 227.30 కోట్ల కేటాయింపులు చేసినట్లు వివరించారు. కొందరు రాజకీయ లబ్ధికోసం ట్రస్ట్ పై నిరాధార ఆరోపణలు చేశారని, న్యాయ సలహా తీసుకుని అలాంటి ఆరోపణలు చేసినవారిపై కేసులు పెడతామన్నారు.

# గురునానక్ యూనివర్శిటీ దగ్గర విద్యార్థుల ఆందోళన

**హైదరాబాద్ :**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం గురునానక్ కాలేజీ దగ్గర తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కళాశాలలో కోర్సులకు యూనివర్శిటీ రూ.లక్షలు వసూలు చేసి ఇప్పుడు ప్రభుత్వం అనుమతి లేదని యాజమాన్యం చేతులెత్తేసింది. దీంతో విద్యార్థులు ఆందోళన దిగారు. దీంతో గురునానక్ కాలేజీ ముందు భారీగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎంటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. అయితే.. తమకు న్యాయం చేయాలని, తమడబ్బులు తిరిగి చెల్లించేలా చూడాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఇంటి ముందు బాధితులు నిరసన చేపట్టారు. అయితే తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12 యూనివర్సిటీలకు చెందిన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నివాసముందు బైఠాయించారు. స్పందిచిన సబితా ఇంద్రారెడ్డి గురునానక్ కాలేజీ విద్యార్థుల బాధితులతో మాట్లాడుతున్నారు. అయితే కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లతో కూడా మంత్రి మాట్లాడునున్నట్లు సమాచారం. కాగా.. ఇటు విద్యార్థులు, అటు కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు మంత్రి ఇంటి ముందు ధర్నా చేయడంలో భారీగా పోలీసులు మోహరించారు. నిన్న వందలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఇబ్రహీంపట్నం గురునానక్ కాలేజీ ముందు నిరసన తెలిపారు. న్యాయం జరిగే వరకు ఆందోళన ఆగదన్నారు. యూనివర్సిటీ పేరుతో గురునానక్ కాలేజీ మోసం చేసిందని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని కళాశాల సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. ఆందోళన విరమించాలని.. యాజమాన్యంతో చర్చించి పరిష్కరించుకోవాలని సూచించారు. దీనికి ఆందోళనకారులు ససేమిరా అనడంతో పోలీసులు లాఠీచార్జి చేశారు. వారిని అక్కడి నుంచి బలవంతంగా బయటకు పంపించారు. లాఠీచార్జి చేసి చెదరగొట్టారు. పోలీసుల తీరుపై కూడా విమర్శలు వస్తున్నాయి. విద్యార్థులకు న్యాయం చేయాల్సిన పోలీసులు.. బాధితులపై లాఠీచార్జి చేస్తారా అంటూ మండిపడుతున్నారు. లక్షలకు లక్షలు ఫీజుల రూపంలో చెల్లించామని? ఇప్పుడు ప్రభుత్వం అనుమతి లేదని యాజమాన్యం కోర్సులకు అనుమతి లేదని చెప్పడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.
న్యాయం చేయాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాల ఎదుట ఆందోళన చేపట్టారు.

# అనారోగ్యం నేపథ్యంలో కుటుంబం ఆత్మహత్య

**ఖమ్మం**

భార్యకు క్యాన్సర్ నిర్ధారణ కావడంతో.. దిక్కుతోచని స్థితిలో మనస్తాపంతో కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. కుమార్తెతో సహా దంపతులు చెట్టుకు ఉరేసుకున్నారు. ఈ విషాద ఘటన ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం కొత్త కారాయిగూడెంలో వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తకారాయ గూడేనికి చెందిన పోట్రు కృష్ణయ్య (40), సుహాసిని (35)లకు అమృత (19) అనే కుమార్తె ఉంది. సుహాసినికి నెలన్నర క్రితం ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో గర్భసంచికి శస్త్రచికిత్స చేశారు. అప్పుడు నమూనాలను పంపగా గురువారం క్యాన్సర్‌గా నిర్ధారణ అయింది. తిరువూరు వైద్యులను సంప్రదించగా కీమో థెరపీకి హైదరాబాద్ వెళ్లాలని సూచించారు. ఈ క్రమంలో ఆ ముగ్గురూ తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. తిరువూరు నుంచి స్వగ్రామానికి వచ్చేటపుడు 3 స్టూళ్లు, తాడు కొనుగోలు చేసుకుని వచ్చారు. అనంతరం కొత్తకారాయిగూడెంలోని తమ మామిడితోటకు వారు చేరుకున్నారు. గురువారం రాత్రి అక్కడే మామిడిచెట్టుకు ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. శుక్రవారం ఉదయం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.

# విశాఖలో అడ్డూ, అదుపు లేకుండా భూ దందా

**విశాఖపట్టణం:**

విశాఖ బ్రిటిష్ వారి కాలంలో జిల్లాగా ఏర్పడింది. వందేళ్లకు పైగా చరిత్ర ఉన్న ప్రాంతమిది. తరువాత కాలంలో శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు విశాఖ నుంచే ఏర్పడ్డాయి. అంటే ఒకపుడు ఉత్తరాంధ్రా అంతా విశాఖ జిల్లాగానే ఉండేదన్న మాట. ఇక విశాఖ విభజన ఏపీలో ఇప్పటికీ పెద్ద జిల్లావే. విశాఖలో మొదటి నుంచి ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. అలాగే పారిశ్రామిక విస్తరణ జరిగిన తరువాత అనేక ఇతర పరిశ్రమలు కూడా వచ్చాయి. ఇక విశాఖలో నలభయేళ్ల క్రితం వరకూ జనాభా గట్టిగా అయిదారు లక్షలు మాత్రమే. కార్పోరేషన్ గా ఏర్పడింది కూడా ఆనాడే. విశాఖలో ప్రభుత్వ భూములకు కొదవ లేదు అన్న మాట కొన్ని దశాబ్దాల క్రితం ఉండేది. ఏ పరిశ్రమ పెట్టాలన్నా విశాఖ అనుకూలం అనడానికి కూడా విస్తారంగా భూములు, నీరు ఉండడమే కారణం. రెవిన్యూ రికార్డుల లెక్క ప్రకారం చూస్తే వేలాది భూములు విశాఖ నిండా ఉన్నాయని చెబుతారు. అలాంటి విశాఖలో పాతికేళ్ళ నుంచే భూములు మెల్లగా తగ్గిపోవడం మొదలయ్యాయి. విశాఖ కూడా ఆ సమయం ఉంచే అభివృద్ధిలో పరుగులు తీస్తూ సాగుతోంది. దాంతో భవిష్యత్తుని నాడే చూసిన జాగ్రత్తపరులు హిరణ్యాక్షుడి తరహాలో విశాఖ భూములను చాప చుట్టేసారు అన్న ఆరోపణలు ఉన్నాయి. విశాఖలో రాజకీయ పరిణామాలు కూడా మూడు దశాబ్దాల నుంచి మారిపోయాయి. స్థానికులు కాకుండా ఇతర ప్రాంతాల వారు రావడంతో వారికి ఉన్న ముందు చూపుతో పాటు, వ్యాపార ఆలోచనలు కలగలిపి విశాఖ భూములకు రెక్కలు వచ్చేలా చేశాయని చెబుతారు. ఇక గత రెండు దశాబ్దాలుగా చూసుకుంటే విశాఖ జిల్లాలో భూ కబ్జాలకు గురి కాని ప్రాంతం లేదనే చెబుతారు. దీని మీద వారూ వీరూ అన్న తేడా లేకుండా ఎవరికి పలుకుబడి ఉంటే వారే పెత్తందార్లు అయిపోయారు అన్నది కూడా ఉంది. దాంతో విశాఖలో ప్రభుత్వ భూములన్నీ కూడా హాంఫట్ అన్నట్లుగా మాయం అయిపోయాయి. ఇక తెలుగుదేశం గత అయిదేళ్ల పాలనలో విశాఖలో పెద్ద ఎత్తున భూ దందా సాగిందన్న ఆరోపణలు ఉన్నాయి. సాక్షాత్తూ చంద్రబాబు మంత్రివర్గ సహచరుడు అయ్యన్నపాత్రుడే విశాఖలో పెద్ద ఎత్తున భూములు కబ్జా అయ్యాయని సంచలన అరోపణలు చేశారు. ఇక విపక్షాలు అన్నీ కలసి ఆందోళను చేసిన మీదట చంద్రబాబు సర్కార్ సిట్ ని ఏర్పాటు చేసి దర్యాప్తు జరిపించింది. ఆ నివేదిక బయటపెట్టకుండానే బాబు గద్దె దిగారు, ఇపుడు వైసీపీ సర్కార్ కొత్తగా సిట్ ని ఏర్పాటు చేసింది. దీని నివేదిక ఇంకా రాలేదు కానీ విశాఖలో ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుంటామని మంత్రులు అవంతి శ్రీనివాసరావు, కన్నబాబు చెబుతున్నారు. ఇక నాడు భూకబ్జా జరిగిందని ఒప్పుకున్న టీడీపీ ఇపుడు ప్లేట్ ఫిరాయించడమేంటి అని వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా విశాఖలో భూములు పెద్దల చేతిలో ఉన్నాయని మేధావులు అంటున్నారు. విశాఖ బాగుపడాలంటే ఆ భూములు వెనక్కి తీసుకురావాలని కూడా వారు కోరుతున్నారు. ఈ విషయంలో కేవలం టీడీపీ నేతలు మాత్రమే కాదు అన్ని పార్టీల వారు ఉన్నారని కూడా అంటున్నారు. మరి రాజకీయాలకు అతీతంగా భూ దందాల పైన ఆపరేషన్ చేయగల సత్తా అధికార పార్టీకి ఉందా అన్నదే పెద్ద సందేహం.

# పల్నాడులో జాన్ బీ శపథం

**గుంటూరు, :**

అది పల్నాడు జిల్లా కేంద్రమైన నర్సరావుపేట. పల్నాడు పగ, ప్రతీకారాలకు పెట్టింది పేరు. ఒక్కసారి శపథం చేశారంటే.. ఆ మాటకు కట్టుబడి ఉంటారంతే.. అలా జరిగిందే ఈ ఘటన.. ఓ మహిళ శపథం చేసి మరి ప్రతీకారం తీర్చుకుంది. నర్సరావుపేట పట్టణంలోని ఎస్ ఆర్ కే టీ కాలనీలో జాన్‌బీ అనే మహిళ నివసిస్తుండేది. అదే కాలనీలో ఉండే బాజీతో వివాహేతర సంబంధం ఉంది. బాజీ పై రౌడీ షీట్ ఉంది. ఈ వివాహేతర సంబంధం ఉందని తెలుసుకున్న జాన్‌బీ కొడుకు సుభానికి తెలిసింది. దీంతో బాజీ ఆస్తిలో వాటా కావాలంటూ సుభానీ వేధించడం మొదలు పెట్టాడు. వేధింపులు తట్టుకోలేని బాజీ ఒకరోజు సుభానీకి మద్యం పోయించి హత్య చేశాడు. పాల వ్యానులో మృతదేహాన్ని పడేశాడు. ఈ విషయం తెలుసుకున్న జాన్ బీ.. బాజీతో గొడవ పడింది. తన కొడుకు అడ్రస్ చెప్పాలంటూ గట్టిగా ప్రశ్నించింది. దీంతో బాజీ సుభానీని చంపినట్లు ఒప్పుకొని మృతదేహాన్ని చూపించాడు. కొడుకు మృతదేహాన్ని చూసిన జాన్ బి కన్నీరు మున్నీరుగా విలపించింది. అదే కొడుకు మృతదేహం వద్ద తన కొడుకును చంపిన వారినందరినీ చంపి తీరుతానని శపథం చేసింది. అప్పటినుంచి తన పగ తీర్చుకునే పనిలో పడింది. ఎనిమిది నెలల కిందట సుభాని హత్య కేసులో బాజీకి సహకరించిన అల్లా కాశీంను తన అనుచరులతో కలిసి హత్య చేసింది. ఈ కేసులో ఆరు నెలల పాటు జైల్లో గడిపివచ్చింది. అనంతరం తన కొడుకును పొట్టన పెట్టుకున్న బాజీని హత్య చేసేందుకు సిద్దమైంది. నిన్న ఒంటరిగా దొరికిన బాజీ కళ్ళలో కారం కొట్టి మరీ చంపేశారు. అంతే కాకుండా మృతదేహాన్ని దహనం చేసేందుకు ప్రయత్నించారు. స్థానికులు గమనించడంతో మృతదేహంపై మట్టి పోసి అక్కడ నుండి జారుకున్నారు. రౌడీ షీటర్ బాజీ హత్యతో రంగంలోకి దిగిన పోలీసులు నలుగురిని అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. కాగా.. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

# అనంతలో క్రెడిట్ వార్

**అనంతపురం :**




ఏపీలో ఇప్పుడు ఏ అభివృద్ధి పని జరిగినా క్రెడిట్ వార్ మాత్రం కామనైపోయింది. మేం పునాది వేశామని ఒకరంటే? మేం పూర్తి చేశామని మరొకరు కౌంటరిస్తూ? పొలిటికల్ హీట్ పెంచేస్తున్నారు. పై నుంచి కింది దాకా అన్ని దశల్లో ఇదే వరస. ఇప్పుడు అనంతపురంలోని ఓ వంతెన కూడా ఈ వార్‌లో నలిగిపోతూ? అసలు నన్నెందుకు కట్టార్రా నాయనా?అని ఆత్మఘోష వెళ్ళబోసుకుంటోందట. అనంతపురం వాసుల ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెడుతూ? టవర్ క్లాక్ దగ్గర ఫ్లైవోవర్ నిర్మించారు. గతంలో ఇక్కడున్న పాత బ్రిడ్జి బాగా దెబ్బతిని.. పెరిగిన ట్రాఫిక్ కి అనుకూలంగా లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అదే సమయంలో అనంతపురం మీదుగా చెన్నై- బళ్లారి జాతీయ రహదారి విస్తరణ పనులు జరిగాయి. ఈ ప్రతిపాదన చాలా ఏళ్ల నుంచి ఉన్నా.. వైసీపీ అధికారంలోకి వచ్చాక పనుల వేగం పెరిగింది.సుమారు 311 కోట్లతో జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా అనంతపురం ఎంట్రన్స్‌లో ఉన్న పంగల్ రోడ్డు నుంచి బళ్లారి రోడ్డు వరకు విస్తరణ పనులు చేపట్టారు. ఇందులో భాగంగా టవర్ క్లాక్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జిని నిర్మించారు. 15 నెలల్లోనే పాత బ్రిడ్జి కూల్చివేయడం, కొత్తగా రెండు వరుసల్లో కొత్త ఫ్లై వోవర్ కట్టడం జరిగిపోయాయి. ఈ బ్రిడ్జి నిర్మాణం వల్ల నగర రూపు కూడా మారిందన్నది లోకల్ టాక్. సీఎంగా జగన్ ప్రమాణస్వీకారం చేసి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కొత్త బ్రిడ్జి మీద వైసీపీ నాయకులు భారీ ప్రదర్శన నిర్వహించారు. అదే రోజు రాత్రి విద్యుత్ దీపాల ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ క్రెడిట్ అంతా వైసీపీదేనని చెబుతున్నారు ఆ పార్టీ నాయకులు. సరిగ్గా ఇక్కడే టిడిపి నేతలు ఎంటరైపోయారు. అసలు ఈ ఫ్లైవోవర్ మా పుణ్యమేనంటూ ప్రచారం మొదలుపెట్టారు. గతంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి దగ్గరికి చాలాసార్లు వెళ్లి బ్రిడ్జి కోసం ప్రయత్నాలు చేశామని, అది టీడీపీ హయాంలోనే మంజూరైందని చెప్పుకుంటున్నారట ఆ పార్టీ నేతలు. దీని మీద వైసిపి, టిడిపి నాయకుల మధ్య మాటలు యుద్ధం జరుగుతోంది. మేం శాంక్షన్ చేయించుకు వచ్చామన్నది టీడీపీ వెర్షన్ కాగా?అంత సీన్ ఉంటే.. పనులు ఎందుకు పూర్తి చేయలేకపోయారన్నది వైసీపీ క్వశ్చన్.ఆ రెండు పార్టీలు అలా పోట్లాడుకుంటే? మేమున్నామంటూ మధ్యలో ఎంటరైపోయారు బీజేపీ నాయకులు. బ్రిడ్జి క్రెడిట్ మొత్తం మాదంటూ గట్టిగా వాయిస్ వినిపిస్తున్నారు. మొత్తం కేంద్ర ప్రభుత్వ నిధులతో వంతెన కడితే? మధ్యలో మీ పెత్తనమేందన్నది కాషాయ పార్టీ క్వశ్చన్. కష్టమైనా నష్టమైనా అంతా మాదేనని, క్రెడిట్ మాకే దక్కాలని అంటున్నారట బీజేపీ నేతలు. మేం తెచ్చిన నిధులతో వాళ్ళు సోకులు చేసుకుంటున్నారని విమర్శిస్తోంది అనంతపురం కమలదళం.అసలు మాది, మీది అని కొట్టుకోవడానికి వీళ్లంతా ఎవరు? అది జనం సొమ్ముతో? కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో జరిగిన నిర్మాణం కదా అన్నది కామన్ మ్యాన్ వాయిస్. ఆ విషయాన్ని పక్కనబెట్టి మూడు పార్టీలు క్రెడిట్ వార్‌కు దిగడం జిల్లాలో పొలిటికల్ హీట్ పెంచుతోంది.నిర్మాణ పరమైన క్రెడిట్ కోసం కొట్టుకోవడం ఒక ఎత్తయితే?.ఇప్పుడు ఇంకో రకమైన రాజకీయం రంజుగా నడుస్తోంది. బ్రిడ్జిని అయితే తాత్కాలికంగా ప్రారంభించారు..కానీ.. ఇంకా పేరు పెట్టలేదు. సీఎం జగన్ చేత గ్రాండ్‌గా రిబ్బన్ కత్తిరించి బ్రిడ్జికి పేరు పెట్టాలని భావిస్తున్నారు వైసీపీ నాయకులు. మిగిలిన పార్టీలు, ప్రజా సంఘాలు మాత్రం పూలే, అంబేద్కర్, అబ్దుల్ కలాం, తరిమెల నాగిరెడ్డి ,నీలం సంజీవరెడ్డి ఇలా రకరకాల పేర్లు సూచిస్తున్నాయి. ఈ విషయంలో కూడా పొలిటికల్ వార్ జరుగుతూనే ఉంది. జనం మాత్రం క్రెడిట్ ఎవరన్నా తీసుకోనీ? ఎవరి పేరైనా పెట్టుకోనీ?మాకు ట్రాఫిక్ ఇబ్బందులు తీరాయని హ్యాపీగా ఉన్నారు. రాజకీయ నాయకుల బారసాల తిప్పల్ని మాత్రం ఆసక్తిగా గమనిస్తున్నారు.

# కాంగ్రెస్ గూటికి షర్మిల....?

**హైదరాబాద్ :**




వైఎస్సార్‌టీపీ అధినేత వైఎస్ షర్మిల కాంగ్రెస్‌లోకి వస్తారు..? వస్తున్నారు..? వచ్చేశారు..? ఇలా రోజుకో న్యూస్ సోషల్‌మీడియాలో తెగ చక్కర్లు కొడుతోంది. వీటిని వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు వైఎస్ కాంగ్రెస్ పార్టీ షర్మిల ఎప్పటికప్పుడు కొట్టిపడేస్తున్నా.. షర్మిల రీసెంట్ యాక్టివిటీస్ మాత్రం ఈ వాదనలకు మరింత బలం చేకూరుస్తున్నాయి. పాదయాత్రలో స్వల్ప అస్వస్థతకు గురైన సీఎల్పీ నేత భట్టి విక్రమార్కకు షర్మిల ఫోన్ చేశారు. ఆయనను పరామర్శించారు. భట్టి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్న షర్మిల ఆతర్వాత రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు తెలుస్తోంది. అయితే గత నెల డీకే శివకుమార్‌తో భేటీ తర్వాత షర్మిల వైఖరి మారిందని రాజకీయ వర్గాలంటున్నాయి. కర్నాటకలో కాంగ్రెస్ గెలిచిన తర్వాత షర్మిల కర్నాటక పీసీసీ చీఫ్ డీకే శివకుమార్‌తో భేటీ అవడం అప్పట్లో సెన్సేషన్‌గా మారింది. రీసెంట్‌గా రాహుల్ గాంధీ పుట్టినరోజుకు విషెస్ చెప్పారు. ఇక పొంగులేటితో గతంలోనే భేటీ అవడం.. ఇప్పుడు భట్టితో పొంగులేటి భేటీ తర్వాత షర్మిల.. సీఎల్పీ నేతకు ఫోన్ చేయడం చూస్తుంటే ఆమె త్వరలోనే కాంగ్రెస్‌లోకి వస్తారని అంతా భావిస్తున్నారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ తిరిగి పుంజుకోడానికి రాజకీయ పునరేకీకరణ అవసరమని అధిష్టానం కూడా భావిస్తోందికర్నాటక తరహాలో నేతలంతా కలిసి పనిచేసి ముందు పార్టీని అధికారంలోకి తీసుకురావాలని చూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే పొంగులేటి, జూపల్లితోపాటు.. షర్మిలను కూడా కాంగ్రెస్‌లోకి తీసుకువచ్చేందుకు అన్నిరకాల వ్యూహాలు ఊపందుకున్నాయి. అటు షర్మిల కూడా వరుసగా కాంగ్రెస్ నేతలతో టచ్‌లోకి రావడం.. రాష్ట్ర రాజకీయాల గురించి చర్చిస్తుండడం ఆసక్తి రేపుతోంది.

# మమతా, మల్లారెడ్డి కళాశాలలపై సోదాలు

## నగదు, కీలక పత్రాలు స్వాధీనం

**హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల్లో రెండు రోజుల పాటు నిర్వహించిన సోదాలపై ఎన్ ఫోర్స్ మెంట్ డైరక్టరేట్ ప్రకటన విడుదల చేసింది. 12 వైద్య కళాశాలలు, సంబంధిత వ్యక్తుల కార్యాలయాల్లో.. 16చోట్ల ఈడీ అధికారుల తనిఖీలు చేశారని తెలిపింది. హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, మహబూబ్ నగర్ తో పాటు పలు చోట్లు తనిఖీలు జరిరగాయి. పీజీ మెడికల్ సీట్లను బ్లాక్ చేసినట్లుగా ఫిర్యాదులు రావడంతో సోదాలు చేశామన్నారు. మనీ లాండరింగ్‌కు సంబధించి స్పష్టమైన ఆధారాలు లభించడంతో కేసు నమోదు చేసినట్లుగా తెలింది. పలు కీలక డాక్యుమెంట్లు, పెన్ డ్రైవ్ లు, హార్డు డిస్కులు స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ ప్రకటించింది. మంత్రి మల్లారెడ్డికి చెందిన వైద్య కాలేజీలోనే ఎక్కువ మొత్తం నగదు లభించింది. మల్లారెడ్డి వైద్య కళాశాలలో 1.4కోట్ల నగదు, బ్యాంకు ఖాతాలో ఉన్న 2.89కోట్లు స్వాధీనం చేసుకున్న ట్లుగా తెలిపింది. తెలంగాణ రాష్ట్రంలోని రాష్ట్రంలోని పలు మెడికల్ కాలేజీల్లో ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)ఏకకాలంలో సోదాలు చేపట్టింది. ఆయా కళాశాలల యాజమానుల ఇండ్లు, కార్పొరేట్ కార్యాలయాల్లోనూ సోదాలు నిర్వహించింది. మల్లారెడ్డి మెడికల్ కాలేజీతోపాటు ఎల్బీనగర్‌లోని కామినేని మెడికల్ కాలేజీ, ఎస్వీఎస్, ప్రతిమ, డెక్కన్, మహేందర్‌రెడ్డి మెడికల్ కాలేజీ, ఎంఎన్‌ఆర్ మెడికల్ కాలేజీ, మెడిసిటీ మెడికల్ కాలేజీల్లో ఒకేసారి రైడ్స్ నిర్వహించపీజీ మెడికల్ సీట్ల గోల్‌మాల్ నేపథ్యంలో ఈ సోదాలు చేపట్టింది. సోదాల్లో భాగంగా ఈడీ అధికారులు బృందాలుగా విడిపోయి ఆయా కళాశాలలకు చెందిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు కాలేజీలకు చెం దిన కీలక పత్రాలను, కంప్యూటర్ హార్డ్‌డిస్కలను స్వాధీనం చేసుకున్నారు. ఈడీ సోదాల నేపథ్యంలో ఆయా వైద్యకళాశాలలు, వాటి ఆస్పత్రుల వద్ద భారీ భద్రతను ఏర్పాటు చేశారు. అత్యవసర రోగులను తప్ప మరెవరినీ లోపలికి అనుమతించలేదు. సోదాల్లో ఇద్దరు మంత్రుల కాలేజీలు ఉన్నాయి. మల్లారెడ్డికి చెందిన మల్లారెడ్డి మెడికల్ కాలేజ్ తో పాటు ఖమ్మంలో పువ్వాడ అజయ్ కు చెందిన మమతా మెడికల్ కాలేజీ ఉంది. అయితే ఒక్క మల్లారెడ్డి కాలేజీలోనే నగదు స్వాధీనం చేసుకున్నట్లుగా ఈడీ చెప్పడం ఆసక్తికరంగా మారింది. అక్రమ నగదు స్వాధీనం చేసుకున్నందున మల్లారెడ్డి కాలేజీ యాజమాన్యంపైనే ఈడీ కేసు నమోదు చేశారు.

# రేవంత్ రెడ్డి వి మతిలేని మాటలు

**అమరుల త్యాగాలను స్మరించుకుంటే ఓర్వలేని**

**కుంచితమనస్తత్వంతో ఉన్నడు**

**మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఫైర్**

**హైదరాబాద్**



అమర జ్యోతి నిర్మాణంతో అవినీతి జరిగిందని మాట్లాడుతున్న తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వి మతిలేని మరగుజ్జు మాటలని రాష్ట్ర రోడ్లు భవనాలు,శాసన సభ వ్యవహారాల మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటే ఓర్వలేని కుంచితమనస్తత్వంతో ఉన్నడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమర జ్యోతి నిర్మాణం కేసిఆర్ ప్రభుత్వం ఎంతో గొప్పగా మనసు పెట్టి నిర్మించిందని,ఓట్ల రాజకీయాల కోసం కాదని స్పష్టం చేశారు. ఒకసారి రేవంత్ రెడ్డి 6అంతస్థుల అమర జ్యోతి సందర్శించి అక్కడ ఏర్పాట్లు చూస్తే నిర్మాణ గొప్పతనం అర్థమవుతుందని సూచించారు. తెలంగాణ అమర వీరుల త్యాగాల గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ కు లేదని తేల్చి చెప్పారు. అసలు అమరుల బలిదానాలు జరిగిందే కాంగ్రెస్ పార్టీ చేసిన జాప్యం,గందరగోళ ప్రకటనల వల్ల అని విమర్శించారు. చంపిందే సోనియా గాంధీ అని 2004 లో టిఆర్ఎస్ తో పెట్టుకొని..మాట ఇచ్చి కామన్ మినిమం ప్రోగ్రాం(అఓఖ)లో పెట్టి మాట తప్పారు. 2009 డిసెంబర్ 9న ప్రకటన చేసి వెనక్కు తీసుకున్నారు. అందుకే బలిదానాలు అయినాయి అని మంత్రి గుర్తు చేశారు. విద్యార్థులను సోనియా గాంధీ బలి తీసుకుంటుంది ఆమె తెలంగాణ బలి దేవతా అని నాడు మాట్లాడిన రేవంత్...అమరుల కుటుంబాలతో సోనియా గాంధీ సహపంక్తి భోజనాలు చేస్తుందనడం విడ్డూరంగా,విచిత్రంగా ఉందన్నారు. మేమే చంపామని పాపప్రాయచిత్తం చేసుకుంటారా అని ప్రశ్నించారు. సహపంక్తి బోజనాలు కాదు.. అమరుల కుటుంబాల పాదాలు కడిగి నీళ్లు నెత్తినజల్లుకున్న కాంగ్రెస్ చేసిన పాపం పోదని మంత్రి ఎద్దేవా చేసారు. అమర జ్యోతి లాంటి నిర్మాణం కాంగ్రెస్ వల్ల కాదు..ఆ మనసు వారికి లేదన్నారు. కేసిఆర్ ప్రభుత్వం యావత్ తెలంగాణ సమాజం గర్వించే రీతిలో పూర్తి పారదర్శకంగా అమర జ్యోతి నిర్మించిందని స్పష్టం చేశారు. 50 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ భారత స్వాతంత్ర్య అమరవీరులకు ఒక స్మారకాన్ని ఢిల్లీలో ఎందుకు కట్టించలేదని మంత్రి ప్రశ్నించారు.కేసిఆర్,కెటిఆర్ ను వ్యక్తి గతంగా తిడితే వార్తల్లో ఉంటాననే ఆరాటంతో రేవంత్ పసలేని ఆరోపణలు చేస్తున్నాడని,బ్లాక్ మెయిలర్ తో నీతులు చెప్పించు కోవాల్సిన ఖర్మ మాకు పట్టలేదని మంత్రి వేముల ఘాటుగా వ్యాఖ్యానించారు. చంద్రబాబు మెప్పు కోసం తెలంగాణ ఉద్యమకారులపైకి పిట్టలదొరలా తుపాకీతో వెళ్లిన నీవా అమరవీరుల గురించి మాట్లాడేది,నీవు అమరవీరుల గురించి మాట్లాడితే వారి ఆత్మలు ఘోషిస్తాయి.అమరుల త్యాగాల గురించి అసలు రేవంత్ రెడ్డి కి ఏం తెలుసని మాట్లాడుతున్నడని అని ప్రశ్నించారు. ఓటుకు నోటు కేసులో చిప్పకూడు తిన్న చర్లపల్లి జైలును రేవంత్ పదే పదే కలవరిస్తున్నడని అన్నారు. నోరు అదుపులో పెట్టుకో రేవంత్..మా నాయకుని పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదు..ఖబర్ధార్ అంటూ మంత్రి మరో మారు ఘాటుగా హెచ్చరించారు.

# బల్మూరి వెంకట్ ను పరామర్శించిన ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**నల్గొండ**

మాడ్గుల పోలీస్ స్టేషన్ లో ఎన్ఎస్యూఐ ప్రెసిడెంట్ బలమూరి వెంకట్ ను సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి పరామర్శించారు. గురువారం రాత్రి 2:30 కి వెంకట్ ని కలిసిన మాడ్గుల పోలీస్ స్టేషన్ లో ఎమ్మెల్యే జగ్గారెడ్డి కలిసారు. జగ్గారెడ్డి మాట్లాడుతూ స్టూడెంట్స్ కోసం పోరాడుతున్న వెంకట్ ని అరెస్ట్ చేసి ఇబ్బంది పెట్టడని తీవ్రంగా ఖండిస్తున్నా. అరెస్ట్ చేసి ఓటర్ రింగ్ రోడ్డు కి 69 కిలోమీటర్ల దూరంగా ఉన్న పోలీస్ స్టేషన్ కి తీసుకొచ్చి పెట్టడం ఏంటి..? ఈ విషయాన్ని మేము కూడ వదిలిపెట్టామని హెచ్చరించారు.

## ఆర్టీసీ కాంప్లెక్స్ జలమయం

**శ్రీకాకుళం**

చినుకు పడితే చాలు శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ జలమయంగా మారుతుంది. గతంలో ఈ మరమ్మత్తు పనులు తూ తూ మంత్రంగా చెయ్యడంతో ఈ సమస్య ఏర్పడింది. ఈ మేరకు ప్రయాణీకులు కాంప్లక్స్ వెళ్ళాలంటే నానా అవస్థలు పడుతుంటారు. అయితే అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్ లేకపోవడం వల్లే కాంప్లెక్స్ చెరువు లా తయారువతుదని పలువురు ప్రయణికులు వాపోతున్నారు. అయితే మున్సిపల్ కాలువలు నుండి మురుగు నీరు కాంప్లెక్స్ లోకి రావడంతో కాంప్లెక్స్ లో దుర్వాసనలు వేదజెల్లుడంతో, ప్రయాణీకులు రాక పోకలకు త్రీవ ఇబ్బందులకు పడుతున్నారు. ఈ విషయం ఆర్టీసీ అధికారులకి, రాజకీయ నాయకులకు తెలిసినప్పటికీ చూసి చూడనట్టుగా వ్యవరించడం ఓ విశేషం. అయితే గత 40 సంవత్సరాలుగా ఇలాంటి దుబ్బరమైన పరిస్థితి పునరావతం అవుతున్నప్పటికీ అధికారులు, రాజకీయ నాయకులు పట్టించుకోవడం లేదు. తక్షణమే ఆర్టీసీ అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కారం చెయ్యాలని పలువురు ప్రయణికులు కోరుతున్నారు.

## పట్టపగలు దారుణ హత్య



**కడప**

కడప సంధ్య కూడలి వద్ద పట్టపగలు దారుణం జరిగింది. భూ వివాదాల నేపథ్యంలో శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తిని ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేసి హతమార్చారు. ఘటనలో శ్రీనివాస్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు., పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.జిమ్ కు వెళ్లి తిరిగి వస్తుండగా ఘటన జరిగింది.

## పోలిమేర సుంకులమ్మ గుడిలో చోరీ

**గోనెగండ్ల**

కర్నూలు జిల్లాగోనెగండ్ల ఉత్తేజిత ప్రతినిధి మండల కేంద్రమైన గోనెగండ్ల లో గ్రామ పొలిమేర సుంకులమ్మ గుడిలో గురువారం అర్ధరాత్రి దుండగులు సుంకులమ్మ గుడిలో చోరీకి కలపడ్డారు దాదాపుగా 70 వేల రూపాయలు సుంకులమ్మ దేవత ముక్కు పుడకలు హుండీలో ఉన్న బంగారం వెండి నగలను దొంగలించుకుని వెళ్లారు ఈ సంగతి స్థానిక సుంకులమ్మ గుడి దగ్గర ఉన్న పొలంలో పనిచేసిన వ్యక్తి వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు పోలీసులు అక్కడికి చేరుకొని పరిశీలించగా ఉండికి సంబంధం తాళాలు పగలగొట్టి ఆలయ తలుపులు తాళాలు పగలగొట్టి దొంగల పడ్డట్టు స్థానిక ఎస్సై తిమ్మారెడ్డి విలేకరులకు తెలిపారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఫైర్ మెన్ దుర్మరణం

**నంద్యాల**



నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని బత్తలూరు నల్లగట్ల గ్రామాల నడుమ జాతీయ రహదారిలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో నంద్యాల పట్టణంలోని అగ్నిమాపక శాఖలో ఫైర్ మెన్ గా పనిచేస్తున్న పగడాల సజీవ రాయుడు దుర్మరణం పాలయ్యారు నంద్యాల నుండి ఆళ్లగడ్డ కు ఆయన బైక్ పై వస్తున్నగా గుర్తుకు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు ఆళ్లగడ్డ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## నాచారం లో యువతి సెల్ఫి సూసైడ్

**మేడ్చల్**

రాచకొండ పరిధిలోని నాచారం లో ఒక యువతి సెల్ఫీ ఆత్మహత్య చేసుకుంది. భర్త హేమంత్ వేదింపులు తాళలేక సనా లైవ్ లో ఫ్యాన్ కు ఉరి వేసుకుంది. భర్త ఆమెను దాదాపు ఐదు నెలల నుండి వేధిస్తున్నట్లు సమాచారం. రాజస్థాన్ లో ఇద్దరు ఉద్యోగం చేస్తున్న క్రమం లో గొడవలు వచ్చాయి. ప్రస్తుతం నాచారం లోసన ఉంటోంది. సూసైడ్ చేసుకుంటున్న వీడియో ను సోషల్ మీడియా లో పోస్ట్ చేసింది. తన ఫేస్ బుక్ లో లైవ్ వీడియో పెట్టీ ఫ్యాన్ కు ఉరివేసుకుంది. నాచారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కారు దగ్ధం

**మేడ్చల్**

పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి మీనాక్షి కాలనీ రోడ్డు మార్గం మంటల్లో ఒక కారు కాలిపోయింది. అల్వాల్ కు చెందిన యాదగిరి, సుచిత్ర జంక్షన్ లో తనకు తెలిసిన వ్యక్తి నుంచి రూ.1.80 లక్షల కు కారు కొనుగోలు చేసాడు. తరువాత దాన్ని తన కుమారుడు కార్తిక్ కు అప్పగించాడు. కారు డోరు వద్ద పొగలు రావడం తో అప్రమత్తమైన కార్తిక్ రోడ్డు పక్కన నిలిపివేసాడు. ఇంటికి తీసుకెళ్తున్న క్రమంలో కారులోమంటలు చెలరేగాయి. కారు కారు పూర్తిగా దగ్ధం అయింది.

# ముద్రగడకు జనసైనికుల వినూత్న నిరసన

**కాకినాడ :**

జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను విమర్శిస్తూ.. ద్వారంపూడిని సమర్థిస్తూ లేఖ రాసిన ముద్రగడ పద్మనాభంపై జనసేన పార్టీకి చెందిన కార్యకర్తలు వినూత్న నిరసన తెలుపుతున్నారు. కాపు రిజర్వేషన్ల పోరాటానికి ద్వారంపూడి సహకరించారని అలాంటి వ్యక్తిపై నిందలేయడం ఏమిటని ముద్రగడ లేఖలో పేర్కొన్నారు. దీంతో కాపు రిజర్వేషన్ల పోరాటాన్ని ముద్రగడ వైసీపీకి తాకట్టు పెట్టారని.. జనసైనికులు మండి పడుతున్నారు. అందుకే.. ఒక్కో కార్యకర్త రూ. వెయ్యి చొప్పున ముద్రగకు మనీయార్డర్ చే?తున్నారు. గోదావరి జిల్లాల్లో దీన్నో ఉద్యమంలా చేపట్టి పెద్ద ఎత్తున ఒక్కొక్కరు రూ. వెయ్యి చొప్పున ముద్రగడకు పంపుతున్నారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి గతంలో కాపు ఉద్యమానికి సహకరించారని లేఖలో ముద్రగడ కొనియాడారు. దీంతో కాపు ఉద్యమంలో ముద్రగడతో ప్రయాణించినప్పుడు తెలియక ఆయనతో ఉప్మా తిన్నామని జనసేన కార్యకర్తలు చెబుతున్నారు. ఆ ఉప్మా పంపిన ద్వారంపూడికి డబ్బులు తిరిగి పంపాలంటూ ముద్రగడకు మనియార్డర్లు పంపుతున్నారు. ఉద్యమాన్ని ద్వారంపూడికి తాకట్టు పెట్టిన ముద్రగడ తిరిగి డబ్బులు ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. "మీరు తిన్న ఉప్మాకూ డబ్బులు పంపుతున్నాం" అంటూ జనసేన పీఏసీ సభ్యుడు పంతం నానాజీ వ్యాఖ్యలు చేశారు. ద్వారంపూడిని సమర్థిస్తూ.. పవన్ ను విమర్శిస్తూ ముద్రగడ లేఖ రాయడంపై ఇప్పటికే కాపు సంక్షేమ సేన నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీకి కాపు జాతిని తాకట్టు పెట్టవద్దంటూ హెచ్చరికలు జారీ చేశారు. ముద్రగడ పద్మనాభం లేఖ కాపులంతా తలదించుకునేలా ఉందన్నారు. ఆయన స్థాయిని ఆయనే ఈ లేఖతో దిగజార్చు కున్నారని తెలిపారు. జనసేనాధిపతిగా ఉన్న పవన్ కళ్యాణ్‌ను సినీ హీరోగా ప్రస్తావించడం వెనుక కుట్ర అర్థం అవుతుందని అన్నారు. కాడి పారేసి ఇంట్లో కూర్చున్న ముద్రగడ ఇప్పుడు లేఖ రాయడం వెనుక ఉద్దేశం ఏమిటని ప్రశ్నించారు. కాపు ఉద్యమంలో నష్టపోయిన వారిని పరామర్శించారా అంటూ నిలదీశారు. వంగవీటి మోహనరంగా పేరు జిల్లాకు పెట్టాలని ఎందుకు డిమాండ్ చేయలేదని కొన్ని కాపు సంఘాలు ముద్రగడను ప్రశ్నిస్తున్నాయి. ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి .. పవన్ కళ్యాణ్‌ను, అతని కుటుంబ సభ్యులను బూతులు తిడితే ఎక్కడున్నారని ప్రశఅనించారు. కాకినాడ ఎమ్మెల్యే ద్వారపూడి చంద్రశేఖర్ రెడ్డి కాపు మహిళలను కొడితే ఎందుకు ఖండించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాపు రిజర్వేషన్ ఇవ్వను అన్న జగన్‌కు ఎలా మద్దతు ఇస్తున్నావంటూ కృష్ణాంజనేయులు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దీనిపై ముద్రగడ ఇంకా స్పందించాల్సి ఉంది.

# ప్రైవేట్ సంస్థకు సీనరేజ్ వసూళ్లు

**గుంటూరు :**

ఏపీ సర్కార్ కు వేల కోట్లలో లీజులు ఇస్తున్న శాఖకు నామమాత్రపు సీనరేజ్ వసూలు చేయడం మాత్రం బరువైపోతోందట. వసూళ్లు చేసిపెట్టే సంస్థలకు కమిషన్ రూపంలో ఆదాయాన్ని సమకూర్చాలని సర్కారు యోచిస్తోంది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలు గనుల శాఖ తెరపైకి తీసుకువచ్చింది. ఇక ఖనిజాలను తీసుకువెళ్లే వాహనాలు బరువు చెక్‌చేసుకునే వేయింగ్ మిషన్లను కూడా ప్రయివేటుకు కట్టబెట్టాలని దాదాపుగా నిర్ణయించింది.కొద్ది రోజుల క్రితం జరిగిన సమావేశంలో ఈ మేరకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయడం గమనార్హం. రాష్ట్ర వ్యాప్తంగా 6388 గనులను లీజుకు ఇచ్చారు. ఇప్పటివరకు వీటిపై అధికారం మైనింగ్ శాఖకే ఉంది. అయితే ఖనిజ రవాణా, సీనరేజ్‌లను వసూలు చేయడం శాఖలోని సిబ్బందికి కష్టంగా మారుతున్నట్లు ఆ శాఖ చెబుతోంది. సరైన దృష్టి సారించకపోవడం వల్ల ఆర్థికంగా నష్టం వాటిల్లుతున్నట్లు చెబుతున్నారు. అందుకే జిల్లాను ఒక యూనిట్‌గా గుర్తించి అక్కడ సీనరేజ్ వసూళ్ల బాధ్యతలను ప్రయివేటు సంస్థలకు అప్పగించాలని నిర్ణయించారు. దీనికి థర్డ్ పార్టీ అని ఒక ముద్దు పేరు కూడా పెట్టనున్నారు. ఇలా ప్రయివేటుకు వసూళ్ల బాధ్యత అప్పగించడం వల్ల 35 నుంచి 40 శాతం అదనపు ఆదాయం లభిస్తుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం సీనరేజ్ ద్వారా గత మూడేళ్లలో సగటున రూ.1,261 కోట్లు ఆదాయం వస్తుండగా, ప్రయివేటుకు అప్పగించడం ద్వారా రూ.1,765 కోట్లు వస్తుందని అధికారులు అరచనా వేస్తున్నారు. అయితే 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ.1643 కోట్లు వసూలైన విషయం గమనిస్తే ఇది ప్రయివేటుకి ఇచ్చిన తరువాత వచ్చే అంచనా ఆదాయంకన్నా 122 కోట్లు మాత్రమే తక్కువ.గనుల తవ్వకాల అనంతరం ఖనిజాన్ని రవాణా చేసే సమయంలో భారీగా అక్రమాలు జరుగు తున్నట్లు చాలాకాలంగా ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. దీనిని గుర్తించడంలో, అరికట్టడంలో ఆ శాఖ సిబ్బంది విఫలమవుతున్నారు. అయితే ఇది నిర్లక్ష్యం కాదని, ఒత్తిడి వల్లనే అని చెబుతున్న అధికారులు తరలింపు సమయంలో వాటి బరువును తూచేందుకు గనులకు సమీపంలోనే వేబ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తోంది. అయితే ఇవి కూడా ప్రయివేటు రంగం ద్వారానే ఏర్పాటుచేయాలని భావిస్తుం డడం విశేషం. వేబ్రిడ్జిల వద్ద, క్వారీల వద్ద సిసి కెమేరాలను కూడా ఏర్పాటుచేయాలని ప్రతిపాదిస్తున్నారు గ్రానైట్ వంటి ఖనిజాలపై సీనరేజ్‌ను వసూలు చేసే సమయంలో వాటి ఘనపుటడుగులు, విస్తీర్ణం ఆధారంగా లెక్కించేవారు. అయితే తాజాగా ఖనిజం బరువు ఆధారంగా సీనరేజ్‌ను లెక్కించాలన్న కొత్త ప్రతిపాదన కూడా తెరపైకి తీసుకువస్తున్నారు. ఖనిజ విస్తీర్ణం కన్నా బరువును ప్రాతిపదికగా తీసుకోవడం వల్ల సీనరేజ్ లెక్కలు పక్కాగా ఉంటాయని అధికారులు అంటున్నారు. ఈ విధానంతో 25 శాతం ఆదాయం అదనంగా పెరుగుతుందని వారు అంచనా వేస్తున్నారు. దీనివల్ల ఖనిజాల అక్రమ రవాణాకు చెక్ పెట్టవచ్చునని వారు అభిప్రాయపడుతున్నారు. ఆదాయం పెరిగినా ప్రయివేటుకు బాధ్యతలు అప్పగించడం వల్ల ప్రభుత్వం కొంత కమిషన్ రూపంలో చెల్లించాల్సి ఉంటుందని భావిస్తున్నారు. రవాణా చేసే వారి నుంచి ప్రయివేటు సంస్థలు కమిషన్ తీసుకుంటే అది వినియోగదారులపై ఆర్థికంగా ప్రభావం పడుతుందని అంటున్నారు.

# పూర్ణనంద కేసులో రిమాండ్ రిపోర్ట్

**విశాఖపట్టణం :**

కొన్నేళ్లుగా భక్తి పేరిట మభ్యపెట్టి కబుర్లు చెప్పిన పూర్ణానంద స్వామి, ప్రస్తుతం ఊచలు లెక్కిస్తున్నాడు. బాలికను రెండేళ్ల పాటు నిర్బంధించి లైంగికంగా వేధించిన కేసులో, ఆయన్ను పోలీసులు అరెస్ట్ చేసి కోర్టు ముందు హాజరుపరిచారు. దీంతో.. వచ్చే నెల 5వ తేదీ వరకు పూర్ణానంద స్వామికి కోర్టు రిమాండ్ విధించింది. అయితే.. పూర్ణనంద రిమాండ్ రిపోర్ట్ లో సంచలన విషయాలు చెప్పారు దిశ పోలీసులు.రిమాండ్ రిపోర్ట్‌లో.. అర్ధ రాత్రి మైనర్ బాలిక లని నిద్ర లేపి తన గదికి తీసుకొని వెళ్ళి అత్యాచారం చేసే వాడు అని, స్వామిజీ ఏడాది కాలంగా అత్యాచారం చేయడంతో మరో మైనర్ బాలిక గర్భం దాల్చినట్లు దిశ డీఎస్పీ వివేకానంద తెలిపారు. ఇద్దరు మైనర్ బాలికల పై అత్యాచారం చేసినట్లు ప్రాథమికంగా ఆధారాలు లభించాయని రిమాండ్ రిపోర్ట్ లో పేర్కొన్న దిశ పోలీసులు.. మైనర్ బాలిక గర్భం దాల్చడంతో వారి బంధువులు ఆ బాలిక ను ఆశ్రమం నుంచి తీసుకొని వెళ్లారని పేర్కొన్నారు.బాధితులు గర్భం దాల్చే అవకాశం ఉన్న సమయాలలో టాబ్లెట్స్ ఇచ్చి పూర్ణానంద జాగ్రత్త పడే వాడని తెలిపారు. విశాఖ లోని కేజీహెచ్ ఆసుపత్రిలో పూర్ణానంద స్వామీజీ కి పోటన్సి టెస్ట్ నిర్వహించారు పోలీసులు. ఆశ్రమంలో మొత్తం ముగ్గురు బాలికలు, 9 మంది బాలురు ఉన్నట్టు గుర్తించిన పోలీసులు.. బాధితురాలు స్టేట్మెంట్ ఆధారంగా అతీ.ఔనీ.0/2023 జ/బ. 342, 376 (2)(1), 376(3)లో జీరో ఈఎఖీ నమోదు చేశారు. 323 ఎఖఅ, ూవఞ.6 నీట ఖూఆూూ ంఞబి, 2012 కేసు నమోదు చేశారు పోలీసులు. విజయవాడ లో మహిళా గైనకాలజిస్ట్ చేత వైద్య పరీక్షలు బాధితులకి మెడికల్ టెస్ట్ లు నిర్వహించారు. జీరో ఎఫ్ఐఆర్ ఆధారంగా, దిశ పోలీసులు అతీ.ఔనీ.165/2023 జ/బ.342, 376 (2)(ట), 376(3), 323 ఎఖఅ మరియు ఖూఆూూ చట్టం, 2012లోని సెక్షన్.6లో మళ్లీ కేసు నమోదు చేశారు. ఈ కేసులో బాధితులకు మెడికల్ టెస్ట్ లు నిర్వహించిన తరువాత శాంపిల్స్ ను ఎఫ్.ఎస్.ఎల్ కి పంపించారు ఎఫ్.ఎస్.ఎల్ ప్రాథమిక నివేదిక కూడా అత్యాచారం జరిగినట్టు అధికారులు తేల్చారు.

# కాంగ్రెస్ కు ఓటేస్తే బీఆర్ఎస్ కు వేసినట్లే

**రంగారెడ్డి**

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బీజేపి వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకల్లో కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. తరువాత శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీజేపి సీనియర్ నేత కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. కేంద్రమంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ కేసీఆర్ కుటుంబ పార్టీ. కాంగ్రెస్, బీఅర్ఎస్ నాణానికి రెండు బోరుసుల లాంటివని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే బీఆర్ఎస్ కు వేసినట్లే. తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు ఖాయయని అన్నారు. గడిచిన 8 ఏళ్లలో తెలంగాణ రాష్ట్రానికి వివిధ అభివృద్ధి పనుల కోసం కేంద్రం 6.77 లక్షల కోట్లు మంజూరు చేసింది. కేంద్రం మంజూరు చేసిన నిధులను కేసీఆర్ ప్రభుత్వం ఇతర పథకాలకు దారి మళ్ళిస్తోంది. లిక్కర్ స్కాం కేసులో చట్టం తన పని తాను చేసుకు పోతుంది. అందులో ప్రభుత్వం జోక్యం చేసుకోదు. 9 ఏళ్ల మోడీ పాలన లో దేశవ్యాప్తంగా 50 శాతం రైల్వే లైన్లను ఎలక్ట్రిఫికేషన్ చేసామని అయన అన్నారు.

## చిన్నారిపై కుక్కల దాడి

**హైదరాబాద్**

హైదరాబాద్ మహానగరంలో వీధి కుక్కలే కాదు పెంపుడు కుక్కలు సైతం రెచ్చిపోతున్నాయి. చిన్నారులపై దాడులకు పాల్పడుతున్నాయి. నగరంలోని సనత్ నగర్‌లో దారుణం చోటు చేసుకుంది. సెయింట్ థెరిస్సా స్కూల్‌లో విద్యార్థులపై కుక్క దాడికి పాల్పడింది. చిన్నారి స్కూల్ గ్రౌండ్‌లో ఆడుకుంటుండగా.. ఈ ఘటన జరిగింది. అప్రమత్తమైన విద్యార్థులు టీచర్లకు సమాచారం ఇచ్చారు. వెంటనే ఉపాధ్యాయులు కుక్కదాడిలో గాయపడ్డ చిన్నారిని చికిత్స కోసం స్థానిక ఆస్పత్రికి తరలించారు. అయితే చిన్నారిపై దాడికి పాల్పడ్డ కుక్క ప్రిన్సిపల్ పెంపుడు కుక్కగా గుర్తించారు. దీంతో పాఠశాల ప్రిన్సిపల్ స్కూల్‌కు కుక్కను ఎలా తీసుకొస్తారని స్టూడెంట్ పేరెంట్స్ ఫైర్ అవుతున్నారు. బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు.. ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్నారు.హైదరాబాద్ నగరంలో కుక్కల దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టినా.. ఏక్కడో ఒకచోట కుక్కదాడులు జరుగుతూనే ఉన్నాయి. చిన్నారులు, పెద్దలు డాగ్ ఎటాక్స్‌కు గురవుతూనే ఉన్నారు. కుక్కలు కన్పిస్తే చాలు చిన్నలు, పెద్దలు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం డాగ్ ఎటాక్స్‌పై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మొన్న వార్డ్ ఆఫీసుల ప్రారంభోత్సవంలో మంత్రి కేటీఆర్ సైతం నగరంలో కుక్కల దాడులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంతలోనే మరో ఘటన జరగడం.. అధికారుల నిర్లక్ష్యం తేటతెల్లమవుతుంది.

## కన్నతల్లిని కడతేర్చిన కసాయి

**గుంటూరు**

ఒక వరలో రెండు కత్తులు ఉండవు అన్న విషయం తెలిసిందే.. ఒక ఇంట్లో అత్తాకోడళ్ళు ఉన్నప్పుడు గొడవలు వస్తూనే ఉంటాయి.. కొందరు సర్దుకున్నా కూడా మరికొందరు మాత్రం గొడవల ను పెంచుకుంటూ పోతారు.. ఇప్పుడు ఓ కోడలు అత్త వస్తే కాపురం చెయ్యనని భర్తకు చెప్పేసాడు.. దాంతో అతను తల్లి అడ్డును తొలగించే పనిలో పడ్డారు.. పక్కా ప్లాన్ ప్రకారం అమ్మను చంపేశాడు.. చివరికి పోలీసుల దెబ్బకు అసలు నిజం కక్కేశాడు.. ప్రస్తుతం ఊసలు లెక్కపెడుతున్నారు..ఈ అమానవీయ ఘటన ప్రకాశం జిల్లాలో చోటు చేసుకుంది..వివరాల్లోకి వెళితే.. ప్రకాశం జిల్లా బాపట్ల జిల్లా జే పంగులూరు మండలం రామకూరు గ్రామానికి చెందిన కె సుబ్బులమ్మ భర్త కొన్నేళ్ల క్రితం మరణించాడు. దీంతో కుమారుడు శ్రీనివాసరావు, కోడలితో కలిసి జీవనం సాగిస్తోంది. ఐతే అత్త, కోడళ్లకు క్షణం కూడా పడేదికాదు. కొడుక్కి పెళ్లై ఏళు గడుస్తున్నా వీరిద్దరి మధ్య వివాదాలు సర్దు మనగలేదు. ఈ క్రమంలో ఇటీవల శ్రీనివాసరావు అదే గ్రామంలో కొత్త ఇల్లు కట్టుకున్నాడు. రెండురోజుల క్రితం ఆ ఇంట్లోకి గృహప్రవేశం చేసిన శ్రీనివాసరావు భార్య అత్తగారు ఆ ఇంట్లో అడుగుపెడితే తాను ఉండబోనంటూ తెగేసి చెప్పింది?భార్య కోసం ఆ కొడుకు కన్న పేగును కూడా మరచి తల్లి అడ్డు తొలగించుకోవాలని అనుకున్నాడు..ఈ క్రమంలో బుధవారం రాత్రి అందరూ నిద్రపోయాక తల్లిని బైక్ పై కూర్చోపెట్టుకుని ఊరి చివర ఉన్న చిన్నమ్మకుంట వద్దకు తీసుకెళ్లి, అందులోకి ఆమె ను తోసేశాడు. ఆ తర్వాత ఏం ఎరగనట్లు ఇంటికి వచ్చాడు. మరుసటి రోజు ఉదయం కుంటలో ఆమె మృతదేహాన్ని గుర్తించిన పశువుల కాపర్లు పోలీసులకు సమాచారం అందిచారు.. వెంటనే ఘటనా స్థలాని కి వచ్చిన పోలీసులు మృతదేహన్ని పరిశీలించి పోస్ట్ మార్టం కోసం ఆసుపత్రికి తరలించారు.. కొడుకును గట్టిగా నిలాదీయడం తో అసలు విషయం బయట పెట్టాడు.. నేరం చేసినట్లు అంగీకరించాడు.. పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నాయి..

## వ్యక్తిని కొట్టిచంపిన మహిళ

**రంగారెడ్డి**

రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బుద్వేల్ గ్రామం రజక వాడ బస్తిలో దారుణం జరిగింది. మద్యం మత్తులో మహిళలను వేధించడానికి వెళ్ళిన వ్యక్తిని ఒక మహిళ రాడ్ తో కొట్టి చంపివేసింది. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న రాజేంద్రనగర్ పోలీసులు, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వ్యక్తి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. దగ్గరున్న సీసీ కెమెరాలో ఘటన రికార్డయింది.

## తల్లీకూతురు ఆత్మహత్య

**సైబరాబాద్**

రాయదుర్గం పీయస్ పరిదిలోని మణికొండ లో తల్లి, కూతురు ఇద్దరూ ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఇంట్లో ఉరివేసుకుని బలవన్మరణానికి తల్లి అలివేణి (40), కూతురు లాస్య (14) పాల్పడ్డారు. ఆత్మహత్య కు గల కారణాలు తెలియాల్సి ఉంది. పోస్ట్ మార్టం నిమిత్తం బాడీలను ఉస్మానియా ఆసుపత్రి కీ తరలించారు.

## పిల్లలతో చెరువులోకి దూకినఅక్కాచెల్లెళ్లు

**నిజమాబాద్**

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం అశోక్ సాగర్ లో పిల్లలతో సహా ఇద్దరు అక్కా చెల్లెళ్ళ ఆత్మహత్యా యత్నం చేసారు. ఐదుగురు చెరువులో దూకారు. విషయాన్ని గమనించిన స్థానికులు నలుగురిని రక్షించారు. ఐదేళ్ల బాలుడు గల్లంతు అయ్యాడు. గజఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు.

# బాలుడ్ని ఎత్తుకెళ్లిన చిరుత... కానీ సేఫ్

**తిరుమల :**



తిరుమల అలిపిరి నడక మార్గంలో చిరుత పులి హల్ చల్ చేసింది. ఏడవ మైలు వద్ద చిరుత ఐదేళ్ళ బాలుడిపై దాడి చేసి అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లింది. బాలుడితో పాటుగా ఉన్న బాలుడి తాత, భక్తులు కేకలు వేస్తూ అటవీ ప్రాంతంలో చిరుతను వెంబడించడంతో దాదాపు 150 మీటర్ల దూరంలో చిరుత బాలుడిని వదిలి వెళ్ళింది. ఐతే అటవీ ప్రాంతంలో ఏడుస్తున్న బాలుడిని గుర్తించిన అటవీ శాఖ ఉద్యోగి బాలుడిని సురక్షితంగా అటవీ ప్రాంతం నుండి బయటకు తీసుకొచ్చి టీటీడీ విజిలెన్స్, పోలీసు సిబ్బందికి సమాచారం అందించారు. చిరుత దాడిలో బాలుడి తలకు, గుండె భాగంలో తీవ్రంగా గాయాలు అయ్యాయి.సమాచారం తెలుసుకున్న టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని బాలుడిని హుటాహుటిన 108 వాహనంలో తిరుపతిలోని చిన్న పిల్లల ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరో వైపు చిరుత దాడి ఘటనలో గాయపడ్డ బాలుడిని టీటీడీ ఈఓ ధర్మారెడ్డి పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.ఆధోనికి చేందిన ఐదేళ్ళ బాలుడు కౌశిక్.. తన తల్లిదండ్రులు, తన తాతతో కలిసి అలిపిరి నడక మార్గంలో వెళ్తుండగా ఏడో మైలు వద్ద స్నాక్స్ తీసుకుంటున్న సమయంలో బాలుడిని చిరుత తీసుకెళ్ళిందని తెలిపారు. ఐతే అదే సమయంలో తిరుమలలో విధులు నిర్వర్తించే ఎస్పై రమేష్ తిరుమలకు వెళ్తుండగా ఘటన జరగడంతో భక్తులతో కలిసి బాలుడు ఆచూకీ కోసం అటవీ ప్రాంతం గాలించడం, బాలుడిని సురక్షితంగా తీసుకుని రావడం జరిగిందని, బాలుడి ప్రాణాలకు ఎటువంటి హానీ లేదని చెప్పారు. ఆసుపత్రిలో స్పెషలిస్ట్ వైద్యులు బాలుడికి చికిత్స అందిస్తున్నారని, నడక మార్గంలో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాంమని టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి..ఒకరికి తీవ్ర గాయాలు

**విశాఖపట్నం**



కూర్మన్నపాలెం ఆర్టీసీ డిపో వద్ద శుక్రవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. లారీని బొలెరో వాహనం ఢీ కొట్టిన ఘటనలో ఇద్దరు మృతి చెందారు. మరొకిరికి తీవ్ర గాయాలు అయ్యాయి. వీరంతా షీలా నగర్ స్పీడ్ వైస్ లాజిక్ స్టిక్స్ లో పనిచేస్తున్నారు. అచ్చుతాపురం లో అభిజిత్ ఫైర్ ఎలాసిస్ కార్పొరేషన్ లోడింగ్ లో రిపేర్ చేయడానికి 11 గంటల ప్రాంతంలో ఐదుగురు వెళ్లారు. తిరిగి వస్తుండగా అతివేగంగా బొలెరో వాహనము లారీని ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ప్రమాదంలో అక్కకక్కడే ఇద్దరు మృతి చెందారు. మృతులు సునీల్ గిరి (20), సాంగ్ వాజ్ ( 20). మహమ్మద్ రాజు ఖాన్ తీవ్రగాయాలు అయ్యాయి. నజరుద్దీన్, ప్రమోద్ పాండేలకు స్వల్ప గాయాలయ్యాయి. వీరందరూ హెచ్పీసీఎల్ కాంట్రాక్ట్ కార్మికులే బీహార్ చెందినవారు.

# అక్రమ విద్యాసంస్థలపై తక్షణ చర్యలు

**విజయవాడ**

నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న స్కూల్స్ ,కళాశాలల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. విద్యా చట్టాలను అమలు చేయడం లో వైసీపీ ప్రభుత్వం విఫలం అవుతుందని అఖిల భారత విద్యార్థి పరిషత్ నిరసన ప్రదర్శన చేపట్టింది. కార్పొరేట్ విద్యా విధానాలకు వ్యతిరేకంగా ఏబివిపి కార్యకర్తలు ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయం లోకి చొచ్చుకొనివచ్చారు. రాష్ట్రం లో విద్యా హక్కు చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏబివిపి నేతలు, కార్యకర్తలు విద్యా శాఖ అధికారులకు వినతి పత్రం ఇచ్చేందుకు వచ్చారు. అదే సమయంలో కార్యాలయం గేటు దాటి లోపలి పోలీసులు అనుమతి నిరాకరించడం తో పెద్ద ఎత్తున నినాదాలు చేసుకుంటూ కార్యాలయం లోకి దూసుకెళ్లారు. దీంతో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కార్యాలయం లోపలికి దూసుకెళ్లిన ఎబివిపి నేతలు విద్యాశాఖ కార్యాలయం ఎదుట బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు తో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని ఆరోపించారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ము కాస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీబీఎస్ విద్య పేరుతో కార్పొరేట్ విద్యా సంస్థలు లక్షల్లో దండుకుంటున్నారని మండిపడ్డారు. తక్షణమే రాష్ట్రం లో విద్యా హక్కు చట్టాలను కఠినంగా అమలు చేయాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని ఏబీవిపి నేతలు హెచ్చరించారు..

# పవన్ కళ్యాణ్ కోసం విజయమాల

**అమలాపురం**

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్న వారాహి యాత్ర విజయవంతం కావాలని...ఆయన ఆశయం నెరవేరాలని, రాష్ట్రంలో న్యాయ బద్ధ పాలన రావాలని ఆకాంక్షిస్తూ అమలాపురంలో ఆయన అభిమానులు వెండి పూలతో ఒక ప్రత్యేక విజయమాలను తయారు చేయించి అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలు చేయించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం వస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మెడలో అలంకరించడానికి ఆయన అభిమానులు 511 వెండి పూలతో అత్యంత సుందరంగా విజయమాలను తయారు చేయించారు. పవన్ కళ్యాణ్ మెడలో వేసేందుకు తయారు చేయించిన వెండి పూల విజయ మాలకు సోమవారం అమలాపురం మండలం సమనస శ్రీ పోలేరమ్మ గుడిలో అభిమానులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వారాహి నవరాత్రి దీక్ష ప్రారంభం సందర్భంగా శ్రీ పోలేరమ్మ అమ్మవారి అనుగ్రహం పవన్ కళ్యాణ్ కు పరిపూర్ణంగా లభించాలని ఆకాంక్షిస్తూ అమ్మవారికి ఆవాహన చేసి విజయ మాలకు ప్రత్యేక పూజలు చేయించారు.

ఈ విజయ మాలను ఈనెల 22, 23 తేదీలలో అమలాపురం లో వారాహి యాత్ర నిర్వహించనున్న పవన్ కళ్యాణ్ మెడలో అభిమానులు అలంకరించనున్నారు.

# దాయాది ఘర్షణలో పలువురికి గాయాలు

**కడప**

దాయాది పోరులో ఇరువర్గాలు తలలు పగలగొట్టుకున్న ఘటన ఇది. స్థల వివాదంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం కమ్మవారి పల్లి గ్రామానికి చెందిన కొమ్మినేని మాధవ, కొమ్మినేని సుబ్బయ్య వర్గాల మధ్య స్థల వివాదం కోర్టులో వుంది. అయినప్పటికీ, వివాద స్థలంలో ఒక వర్గం చేపట్టిన నిర్మాణ పనులను అడ్డుకోవడానికి ఇంకొక వర్గం ప్రయత్నించింది. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించి, వివాద స్థలంలో చేపట్టిన కట్టడాలను అడ్డుకోవలసిన అధికారులు. ఒక వర్గానికి కొమ్ము కాయడం సరికాదని బాధిత వర్గం వాపోతుంది

# ఎన్నికల మూడ్ లోకి పార్టీలు...

**హైదరాబాద్ :**

తెలంగాణలో ఎన్నికల మూడ్ వచ్చేసింది. ప్రధాన పార్టీలు గేర్లు మార్చి వేగం పెంచాయి. అధికార భారత రాష్ట్ర సమితి పార్టీ పరంగా పెద్దగా కార్యక్రమాలు నిర్వహించనప్పటికీ.. ప్రభుత్వం తరపున మాత్రం వారంలో మూడు, నాలుగు కార్యక్రమాలను నిర్వహిస్తూ గత తొమ్మిదేళ్ళ తమ పాలనలో ఏం చేశామో ప్రజలకు వివరించేందుకు ప్రయత్నిస్తున్నారు. కలెక్టరేట్ల కొత్త భవనాలు, హౌజింగ్ కాలనీల ప్రారంభోత్సవాలలో ముఖ్యమంత్రి కేసీఆర్ విరివిగా పాల్గొంటున్నారు. కేసీఆర్ కేబినెట్‌లో కీలక మంత్రులు కేటీరామారావు, హరీశ్ రావు సైతం జిల్లాల పర్యటనలను వేగవంతం చేశారు. తాజాగా హైదరాబాద్ నగర సిగలో మూడో ఆణిముత్యాన్ని చేర్చారు గులాబీ బాస్ కేసీఆర్. నగరం నడిబొడ్డు రూపురేఖలు మారుస్తూ ట్యాంక్ బండ్ సమీప ప్రాంతంలో నిర్మించిన కట్టడాలలో తొలుత భారీ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అదయ్యాక తమ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సచివాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు. తాజాగా ట్యాంక్ బండ్ పక్కనే జలదృశ్యానికి సమీపంలో నిర్మించిన అమర వీరుల స్థూపాన్ని సీఎం ఆవిష్కరించారు. నభూతోనభవిష్యతిలా అమరజ్యోతి ప్రారంభోత్సవంలో డ్రోన్ షో నిర్వహించారు. చాలా రోజుల తర్వాత కేసీఆర్ తెలంగాణ ఉద్యమ అంశాలను ప్రస్తావించి, సభికుల్లో ఉద్వేగం రేకెత్తించారు. ఇకపై జిల్లాల పర్యటనలను కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు వేగవంతం చేస్తారన్న ప్రచారం బీఆర్ఎస్ పార్టీ వర్గాల్లో జోరుగా సాగుతోంది.ఇక తెలంగాణలో కాంగ్రెస్ పార్టీది జోరందుకున్న వైనం. కర్నాటక ఎన్నికల ఫలితాలిచ్చిన ఉత్సాహంతో తెలంగాణ కాంగ్రెస్ నేతలు దూకుడు ప్రదర్శిస్తున్నారు. కర్నాటక ఫలితాల వరకు తెలంగాణలో మూడు పార్టీలు బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు సమాన స్థాయిలో ధీటుగా వున్నాయని అంతా భావించారు. కానీ కర్నాటక ఫలితాలు తెలంగాణపై పెద్ద ప్రభావాన్నే చూపాయి. రాష్ట్రంలో బీజేపీ నేతల్లో ఒక్కసారి స్థబ్దత ఏర్పడింది. ఆ పార్టీ ప్రారంభించిన ఆపరేషన్ ఆకర్ష నిలిచిపోయింది. అదేసమయంలో తెలంగాణ కాంగ్రెస్ నేతల్లో ఉత్సాహం పెరిగింది. పార్టీలో చేరికలు కూడా పెరిగాయి. ఖమ్మం జిల్లాకు చెందిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పాలమూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు సమాన దూరం పాటిస్తున్న సమయంలో వెల్లడైన కర్నాటక ఫలితాలు వారిద్దరినీ కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపేలా చేశాయి. అయితే, ఇక్కడ ఓ గొబెల్స్ ప్రచారం.. ఇంకా చెప్పాలంటే ఒకట్రెండు మీడియా సంస్థలు కావాలని రాస్తున్న వార్తలు గందరగోళం రేకెత్తిస్తున్నాయి. చాలా కాలం క్రితమే కాంగ్రెస్ పార్టీని వీడి బీజేపీలో చేరిన పలువురు నేతలు తిరిగి గాంధీభవన్ వైపు చూస్తున్నారంటూ రెండు పత్రికలు అదేపనిగా కథనాలు రాస్తున్నాయి. తాము పార్టీ మారడం లేదని వారు పదేపదే చెబుతున్నా.. ఈ ఊహాజనిత వార్తలను కొందరు కొనసాగిస్తున్నారు. బీజేపీలో వున్న ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్నది ఆ కథనాల సారాంశం. అయితే, వారు పదేపదే తమకా ఆలోచన లేదని చెబుతూ వుండడం బీజేపీ నాయకత్వానికి కాస్త ఊరటనిచ్చే అంశం.జిల్లాల వారీగా చూస్తే ఉమ్మడి పాలమూరు, నల్గొండ, ఖమ్మం, రంగారెడ్డి జిల్లాలపై కాంగ్రెస్ నాయకత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చర్చ జరుగుతోంది. ఈ నాలుగు జిల్లాల్లో కలిపి మొత్తం 40 అసెంబ్లీ సీట్లున్నాయి. వీటిని ఏకమొత్తంగా కైవసం చేసుకునేందుకు టీపీసీసీ వ్యూహరచన చేస్తున్నట్లు చెప్పుకుంటున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో బీజేపీలో వున్న ఓ కీలక నేతను రప్పించుకోవడం ద్వారా ఆ జిల్లాలో పట్టుసాధించాలని టీపీసీసీ వ్యూహరచన చేస్తున్నట్లు తెలుస్తోంది. బీజేపీ సైతం తమకు పట్టున్న జిల్లాల్లో ఏకమొత్తంగా సీట్లు కైవసం చేసుకోవాలని ప్లాన్ చేస్తోంది. ఉత్తర తెలంగాణ జిల్లాలతోపాటు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని విద్యావంతులను ప్రభావితం చేసే దిశగా కమలనాథులు కార్యాచరణ అమలు చేస్తున్నారు. ఇంటింటికీ బీజేపీ పేరిట బీజేపీ రాష్ట్ర నేతలు గ్రౌండ్ లెవెల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. కరీంనగర్ జిల్లాల్లో టీ.బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్, సికింద్రాబాద్ పరిధిలో కేంద్ర టూరిజం శాఖా మంత్రి జి.కిషన్ రెడ్డి ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో స్వయంగా పాల్గొని, పార్టీ అధిష్టానమిచ్చిన ఆదేశాలను తు.చ. తప్పకుండా పాటించారు. మూడు ప్రధాన పార్టీలు ప్రజల్లోకి వెళ్ళేందుకు తమదైన శైలిలో కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తుండడంతో తెలంగాణలో ఎన్నికల మూడ్ సుస్పష్టంగా కనిపిస్తోంది.

# పెళ్లిని ఆపేసిన ఫేస్ బుక్...

**విజయవాడ :**


గుడివాడలో జరిగిన ఘటన యువతీ యువకులు ఎంత జాగ్రత్తగా ఉండాలో చెబుతోంది. సోషల్ మీడియా పరిచయాలు ఎంతటి ప్రమాదానికి దారి తీస్తాయో ఎందరి జీవితాలను కేసుల్లో ఇరికిస్తాయో రూడీ చేసింది.సోషల్ మీడియా పరిచయం రెండు మూడు కుటుంబాలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సి వచ్చింది. పది మంది వరకు కేసుల్లో ఇరుక్కున్నారు. ఓ యువతి చేసిన పని ఇప్పుడు అందరూ తలదించుకోవాల్సి వచ్చింది. ఎన్టీఆర్ జిల్లా గుడివాడలో జరిగిన ఘటన యువతీ యువకులు ఎంత జాగ్రత్తగా ఉండాలో చెబుతోంది. ముఖ్యంగా సోషల్ మీడియా పరిచయాలు ఎంతటి ప్రమాదానికి దారి తీస్తాయో... ఎందరి జీవితాలను కేసుల్లో ఇరికిస్తాయో రూడీ చేసింది. గుడివాడకు చెందిన ఓ యువతికి ఫేస్‌బుక్‌లో ఓ వ్యక్తి పరిచయం అయ్యాడు. అతని పేరు న్యూటన్ బాబు. సరదాగా మొదలైన ఈ పరిచయం తర్వాత చాలా మలుపులు తిరిగింది.గుడివాడ టూటౌన్ పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం... న్యూటన్ బాబుతో ఆమె పరిచయం కాస్త మరింత దూరం తీసుకెళ్లింది. మొబైల్ నెంబర్‌ల షేరింగ్... తర్వాత వాట్సాప్ చాటింగ్ అబ్బో మాటలు, రొమాంటిక్ మేసజ్‌లతో టైం చాలా ఫాస్ట్‌గా సాగిపోయింది. చాటింగ్‌తో ఆగని వీరిద్దరు... ఫిజికల్‌గా కూడా దగ్గరయ్యారు. ఫైనల్ డెస్టినేషన్‌కు చేరుకున్నాక అడ్డులేదనుకున్నారేమో. ఏకాతంగా ఉంటూనే సెల్ఫీలు తీసుకున్నారు. షేర్ చేసుకున్నారు. ఇలా కొన్ని నెలల పాటు సాగిందీ యవ్వారం. ఒకరితో ఒకరు వీడియో కాల్స్ మాట్లాడుకునేవాళ్లు. అందరిలా కాదు. వీళ్లు చాలా స్పెషల్. అందుకే నగ్నంగా వీడియోకాల్స్ చేసుకునేవాళ్లు. ఇలా ఇద్దరి మధ్య రిలేషన్ పీక్స్‌కు వెళ్లింది. అక్కడే వీళ్ల లవ్ స్టోరీకి ఎండ్‌కార్డు పడింది. కాదు కాదు... ఆ యువతే ఎండ్ కార్డు వేసేసింది. న్యూటన్ బాబుతో రిలేషన్‌లో ఉండగానే మరో వ్యక్తిని చూసింది. పెళ్లికి రెడీ అయింది. ఏలూరు జిల్లా మండవల్లికి చెందిన వ్యక్తితో వివాహం నిశ్చయమైంది. మళ్లీ అక్కడే అదే సీన్స్ రిపీట్ అయ్యాయి. ఈ ఎపిసోడ్‌లో కూడా చాలా బోల్డ్ సీన్స్ ఉన్నాయి. లవర్‌తోనే చాలా దూరం వెళ్లి ఆమె... కాబోయే భర్తతో ఇంకెంత దూరం వెళ్లి ఉంటుందో ఊహించుకోండి. పెళ్లికి ముందే ఫిజికల్‌గా కూడా కలిశారు. వీళ్లు హద్దులు దాటేస్తున్నారని గ్రహించిన పెద్దలు పెళ్లి ముహూర్తం పెట్టేశారు. మరికొన్ని రోజుల్లో పెళ్లి జరగబోతుందన్న టైంలో వరుడి మొబైల్‌కు ఓ వీడియో వచ్చింది. అందులో ఉన్న బోల్డ్ కంటెంట్ చూసి గురుడు షాక్ అయ్యాడు. అందులో ఉన్న హీరోయిన్ తన భార్యే కానీ పక్కనే ఉన్నది తను కాదు వేరే వ్యక్తి. ఆ వీడియో చూసిన వరుడి బీపీ రైజ్ అయింది. వెంటనే వీడియో పంపించిన వ్యక్తికి ఫోన్ చేశాడు. ఏం జరిగిందో తెలుసుకున్నాడు. ఆ వీడియో పంపింది తనకు కాబోయే భార్య మాజీ ప్రియుడు న్యూటన్ బాబేనని గ్రహించాడు.

కాబోయే భార్య గురించి అసలు విషయం తెలిశా ఇంట్లో పెద్దలకు విషయాన్ని చెప్పాడు. వాళ్లు కూడా నమ్మకపోయేసరికి వీడియో చూపించాడు. అది చూసిన వాళ్లు కూడా ఆశ్చర్యంతో బిగుసుకుపోయారు. విషయాన్ని పెళ్లి పెద్దల ముందు పెట్టాడు. వాళ్లకు సాక్ష్యంగా వీడియో పంపించాడు. అత్తింటివారికి కూడా ఈ వీడియోను షేర్ చేసి మీ అమ్మాయి బాగోతం చూడండని మెసేజ్ చేశారు. ఆ అమ్మాయిని పెళ్లి చేసుకోవడం కదరదని చెప్పేసిన వ్యక్తి... తనకు తెలిసిన వారందరికీ వీడియోను షేర్ చేశాడు. అప్పటికీ ఆవేశాన్ని ఆపోలేకపోయిన ఆ యువకుడు న్యూటన్ బాబు బంధువులకు కూడా పంపించాడు. ఇలా ఆ వీడియో లోకల్ గ్రూప్స్‌లో వైరల్‌గా మారిపోయింది. దీంతో అమ్మాయి తరఫువాళ్లు తలెత్తుకోలేని పరిస్థితి ఏర్పడింది. అందరూ ఫోన్లు చేసి అడగడంతో ఏం చేయాలో తెలియక తలలు పట్టుకున్నారు. వీడియోల షేరింగ్ ఆగకపోవడం, ఓవైపు బంధువుల నుంచి వస్తున్న ఫోన్లు దాటికి తట్టుకోలే అమ్మాయి తరఫు వాళ్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే పోలీసులు ఎంటరై... వీడియో తీసిన వ్యక్తి మొదలుకొని, వీడియో షేర్ చేసిన వివాహ పెద్దలు, కుటుంబ సభ్యులు అందరిపై కేసు పెట్టారు. గుడివాడ టూటౌన్ సీఐ బి. తులసీధర్ సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో ఆధారాలు సేకరించారు. యవతిని బెదిరించి నగ్న వీడియోను చిత్రీకరించిన న్యూట్రన్ బాబుపై అత్యాచార యత్నం కేసు, కాబోయే భర్తపై అత్యాచారం కేసు, పెళ్లి పెద్దలు, ఇతర బంధువులపై 109, 120(బి) ఐటీ చట్టం కింద కేసులు నమోదు చేశారు.

# బద్వేల్ లో ఫ్యామిలీ కౌన్సిలింగ్ కేంద్రం ప్రారంభం

**ప్రారంభించిన ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా జిల్లా ఎస్పీ అంబురాజన్**

**బద్వేలు**



జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బద్వేలులో ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ ఏర్పాటు చేశారు శుక్రవారం బద్వేలు మాజీ ఎమ్మెల్యే ఎం.ఎల్.సి డి.సి గోవిందరెడ్డి, ఎం.ఎల్.ఏ డా.సుధ లతో కలిసి ప్రారంభించిన జిల్లా ఎస్.పి కే.కే.ఎన్ అన్బురాజన్ ప్రారంభించారు.. ఈ సందర్భంగా గౌరవ ఎం.ఎల్.సి గోవిందరెడ్డి మాట్లాడుతూ ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ ను ప్రజలు సద్వినియోగం చేసుకుని కుటుంబ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. మహిళల భద్రతకు పెద్ద పీట వేస్తూ జిల్లా ఎస్.పి కే.కే.ఎన్ అన్బురాజన్ బద్వేలు పట్టణంలో ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. బద్వేలు ఎం.ఎల్.ఏ డా.సుధ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో వివాహ వ్యవస్థకు ఎంతో గౌరవం ఉందన్నారు. విదేశీ సంస్కృతుల మోజులో పడి కుటుంబాలు విచ్ఛిన్నం కాకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇలాంటి కౌన్సిలింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రధాన మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి పలు సందర్భాల్లో మహిళల భద్రతకు వారికి రక్షణ కల్పించడానికి పోలీసు శాఖ ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని చెప్పారని గుర్తు చేశారు. జిల్లా ఎస్.పి కే.కే.ఎన్ అన్బురాజన్ మాట్లాడుతూ మహిళా పోలీసులు, వాలంటీర్లు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు వారి పరిధిలో ఎక్కడైనా కుటుంబ సమస్యలు ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ కు తీసుకువచ్చేలా చూడాలని సూచించారు. ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లో డాక్టర్లు, లాయర్లు, ఐ.సి.డి.ఎస్, పోలీసులు, సైకాలజిస్టులు ఉంటారని, వారందరి సమక్షంలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తారని ఎస్.పి తెలిపారు. తమ పరిధిలోని గ్రామాల్లో ఎవరూ పట్టించుకోని పరిస్థితుల్లో ఉండే వృద్ధులను గుర్తించి వారిని ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు తెలుసుకోవాలని ఎస్.పి తెలిపారు.తొలిరోజే మహిళా డాక్టర్ కుటుంబాన్ని నిలబెట్టిన కౌన్సిలింగ్ సెంటర్:×బద్వేలు పట్టణానికి చెందిన ప్రముఖ మహిళా డాక్టర్ ఊపిరి తిత్తుల వ్యాధుల నిపుణులుగా ప్రస్తుతం ఢిల్లీ లో ఉంటున్నారు. భార్యాభర్తల మధ్య మనస్పర్ధలతో ఉంటున్న వారిరువురికి ఎం.ఎల్.సి, ఎం.ఎల్.ఏ, జిల్లా ఎస్.పి కలిసి కౌన్సిలింగ్ నిర్వహించి వారిని మళ్ళీ ఏకం చేయడంతో అందరూ హర్షం వ్యక్తం చేశారు. భారతీయ కుటుంబ వ్యవస్థను పరిరక్షించుకునేందుకు ఇలాంటి కౌన్సిలింగ్ కేంద్రాలు ఎంతో దోహదపడతాయని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో మైదుకూరు డి.ఎస్.పి ఎస్.ఆర్ వంశీధర్ గౌడ్, బద్వేలు అర్బన్ సి.ఐ వెంకటేశ్వర్లు, రూరల్ సి.ఐ హనుమంతు నాయక్, పోలీసు సిబ్బంది, మహిళా పోలీసులు, స్థానికులు పాల్గొన్నారు.

# స్టార్ లింక్స్ వర్సెస్ రిలయన్స్

**ముంబై :**

ప్రపంచ కుబేరుడు ఎలన్ మస్క్, ఆసియాలో అత్యంత సంపన్నుడు ముకేశ్ అంబానీ పరస్పరం పోటీకి దిగనున్నారు! అత్యంత వేగంగా స్టార్ లింక్ సాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్‌ను భారత్‌కు పరిచయం చేయాలని మస్క్ తొందరపడుతున్నాడు. అయితే రిలయన్స్ జియోను నడిపిస్తున్న అంబానీ దానిని తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారని తెలిసింది. ప్రస్తుతం ప్రధాని నరేంద్రమోదీ అమెరికాలో పర్యటిస్తున్నారు. అక్కడి బిజినెస్ టైకూన్స్‌తో సమావేశం అవుతున్నారు. ఈ నేపథ్యంలో భారత్‌లో స్టార్ లింక్ సాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నానని మస్క్ మంగళవారం ప్రకటించారు. అక్కడి గ్రామీణ ప్రాంతాలకు అత్యధిక వేగంగా ఇంటర్నెట్ అందించేందుకు ఇదెంతో ఉపయోగపడుతుందని నొక్కి చెప్పారు. అయితే లైసెన్సింగ్ ఫీజు తీసుకొని అనుమతి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. దీనిని రిలయన్స్ జియో వ్యతిరేకిస్తోందని తెలిసింది. అలా చేస్తే కాంపిటీషన్ ఆరోగ్యకరంగా ఉండదని, భారత కంపెనీలు వెనకబడతాయని అంబానీ అంటున్నారు. కాబట్టి సాటిలైట్ స్పెక్ట్రమ్‌ను వేలం వేయాలని సూచిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో ఎలన్ మస్క్ స్టార్ లింక్ సేవల్ని మొదలు పెట్టారు. ఇందుకోసం ఆ దేశాలు కేవలం లైసెన్సింగ్ ఫీజును వసూలు చేశాయి. సాటిలైట్ స్పెక్ట్రమ్ సహజ వనరు అని వేలం నిర్వహిస్తే జియోగ్రాఫికల్ రిస్ట్రిక్షన్స్‌తో సేవల ధరలు మరింత పెరుగుతాయని మస్క్ అంటున్నారు. దాంతో విదేశీ కంపెనీల డిమాండ్లకు తలొగ్గొద్దని అంబానీ భారత ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఏదేమైనా విదేశీ కంపెనీలు పోటీకి రాకుండా అడ్డుకోవాలని అనుకుంటున్నారు. ప్రస్తుతం రిలయన్స్ జియోకు 43.9 కోట్ల మంది టెలికాం యూజర్లు ఉన్నారు. కంపెనీ మార్కెట్ లీడర్‌గా ఉంది. ఇక 80 లక్షల బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్లతో 25 శాతం మార్కెట్ వాటాను దక్కించుకుంది. భారత సాటిలైట్ స్పెక్ట్రమ్ వేలంపై పారిశ్రామిక వర్గాల నుంచి అభిప్రాయాలు కోరగా 64 మంది స్పందించారు. 48 మంది లైసెన్సింగ్, 12 మంది వేలానికి ఓటేశారు. మిగిలిన వాళ్లు తటస్థంగా ఉన్నారని తెలిసింది. సాటిలైట్ బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందించేందుకు స్టార్ లింక్‌తో పాటు అమెజాన్ వెబ్ సర్వీసెస్, వన్ వెబ్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. టెస్లా వ్యవస్థాపకుడు, సీఈఓ ఎలన్ మస్క్ ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఈ సందర్భంగా ఆయన భారత ప్రధానిని ప్రశంసించారు. న్యూయార్క్‌లో ఆయనతో సమావేశం అయ్యాక మీడియాతో మాట్లాడారు. భారత ప్రధానికి దేశాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ ఉందన్నారు. దేశంలో పెట్టుబడులు పెట్టడానికి టెస్లాను రమ్మని ఆహ్వానించారని అన్నారు. మోదీతో మీటింగ్ తర్వాత మాట్లాడిన ఎలన్ మస్క్... తాను మోదీకి అభిమానినని చెప్పారు. ప్రధాని మోదీతో సమావేశం చాలా ఉత్సాహ పూరిత వాతావరణంలో జరిగిందన్న మస్క్..త్వరలో భారత్ పర్యటనను రానున్నట్లు ప్రకటించారు. స్టార్ లింక్ ఇంటర్నెట్ ను ఇండియాకు తీసుకురావటం ద్వారా మారుమూల పల్లె ప్రాంతాలకు ఇంటర్నేట్ సేవలను అందించేందుకు అవకాశంపైనా ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు మస్క్ తెలిపారు.

# బీజేపీ కార్యక్రమాల్లో కనిపించని సీనియర్లు

**హైద్రాబాద్ :**

తెలంగాణ బీజేపీలో గందరగోళం కొనసాగుతోంది. అగ్రనేతల పర్యటనలు వాయిదా పడటం.. పార్టీల్లో చేరికలు లేకపోవడం.. కాంగ్రెస్ పుంజుకుం టుందన్న ప్రచారంతో ఎక్కువ మంది సీనియర్లు సైలెంట్ అవుతున్నారు. పార్టీ కార్యక్రమాల్లోనూ పెద్దగా పాల్గొనడం లేదు. బీజేపీ 9 ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా ఇంటింటికీ బీజేపీ పేరుతో ప్రజల్లోకి వెళ్లారు బీజేపీ నేతలు. తెలంగాణలో గురువారం ఒక్కరోజే 35 లక్షల కుటుంబాలన కలవాలనుకున్నారు. పోలింగ్ బూత్ అధ్యక్షుడి మొదలు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుల వరకు ప్రతి ఒక్కరూ తమ తమ నియోజకవర్గాల్లో ప్రజలను కలస్తున్నారు. కానీ సీనియర్ నేతలు మాత్రం చాలా మంది సైలెంట్ గా ఉన్నారు. ఎమ్మెల్యే ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తమ నియోజకవర్గాల్లో ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని చేపట్టలేదు. అలాగే మరికొంత మంది కీలక నేతలు కూడా అంతే అసంతృప్తితో ఉన్నారు. యెన్నం శ్రీనివాసరెడ్డి, జిట్టా బాలకృష్ణారెడ్డి వంటి వారు కూడా దూరంగా ఉన్నారు. వీరు ఇన్ యాక్టివ్ కావడంతో బీజేపీ హైకమాండ్ ఆరా తీసినట్లుగా తెలుస్తోంది. ప్రధాని మోదీ పాలనా విజయాలపై చేపట్టిన కార్యక్రమం కాబట్టి అందరూ పాల్గొంటారని అను కున్నారు. కానీ పార్టీ మారుతారని ప్రచారం జరుగుతున్న వారే పాల్గొనక పోవడంతో తెలంగాణ బీజేపీ గురించి ఢిల్లీ అగ్రనేతలు ఆరా తీస్తున్నట్లుగా చెబుతు న్నారు. ఈటల రాజేందర్ కొంత కాలగా బీజేపీ హైకమాండ్ పై అసంతృప్తిగా ఉన్నారు. ఆయన తెలంగాణ బీజేపీ చీఫ్ పదవిని ఆశిస్తున్నారు. కానీ హైకమాండ్ బండి సంజయ్ నే కొనసాగించాలని నిర్ణయించుకుంది. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.. బీఆర్ఎస్ ను ఓడించే పార్టీ బీజేపీనేనని నమ్మి పార్టీలో చేరారు. కానీ ఇప్పుడు రెండు పార్టీల మధ్య ఏదో జరుగుతోందన్న భావనలో ఉన్నారు. అదే సమయంలో రాజగోపాల్ రెడ్డి సోదరుడు వెంకట్ రెడ్డి కాంగ్రెస్ లో నే ఉండనున్నారు. రాజగోపాల్ రెడ్డి మళ్లీ పార్టీ మారకపోతే ఆయన సోదరుడిపై కాంగ్రెస్ లో అనుమాన మేఘాలుంటాయి. అందుకే ఆయన కూడా పార్టీ మారాల నుకుం టున్నారని అంటన్నారు. వీరిద్దరూ తరూ? సమవేశం అవుతున్నారని ఇంకా చాలా మంది పార్టీ మారే వారి జాబితాలో ఉన్నారంటున్నారు. తెలంగాణ బీజేపీపై హైకమాండ్ దృష్టి సారించలేకపోతోంది. అగ్రనేతల పర్యటనలు రద్దు అవుతు న్నాయి. అమిత్ షా ఖమ్మం పర్యటన సందర్భంగా బలప్రదర్శనకు ఏర్పాట్లు చేసినప్పటికీ .. గుజరాత్ తో తుపాన్ కారణంగా రద్దు కావడంతో పార్టీ నేతల్లో నిరాశ ఏర్పడింది. అదే సమయంలో పార్టీ నేతల్లో ఏర్పడిన అసంతృప్తిని తగ్గించడానికి ఎలాంటి ప్రయత్నాలు చేయడం లేదు.

# డెంగ్యూలతో కలకలం

**హైదరాబాద్ :**

నైరుతి రుతుపవనాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించడానికి ముందే డెంగ్యూ జ్వరాలు ప్రబలుతున్నాయి. హైదరాబాద్ మహా నగరంతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి. ఈ ఏడాది ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 200 కేసులు నమోదుకాగా.. వీటిలో అత్యధికంగా హైదరాబాద్ నగరంలోనే నమోదయ్యాయి. డెంగ్యూ కేసుల ప్రాథమిక దశ మొదలుకావడం హైదరాబాద్ నగరవాసులు వణికిస్తోంది. వర్షాల కారణంగా మరో మూడు మాసాలకు డెంగ్యూ కేసుల సంఖ్య క్రమంగా పెరిగే అవకాశముందని వైద్య నిపుణులు అంచనావేస్తున్నారు. గత ఏడాది (2022) తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 8,756 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. ఈ సంవత్సరం కూడా అదే సంఖ్యలో డెంగ్యూ కేసులు నమోదుకావచ్చని వైద్య శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం నమోదవుతున్న డెంగ్యూ కేసుల్లో చాలా వరకు తేలికపాటి తీవ్రత కలిగినవిగా అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా జనరల్ ఆస్పత్రి, ఫీవర్ ఆస్పత్రిలో కొన్ని కేసులు నిర్ధారణకాగా.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా కేసులు నమోదవు తున్నాయి. వర్షాలు మొదలుకావడంతో ముందు ముందు డెంగ్యూ కేసుల సంఖ్య హైదరాబాద్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా గణనీయంగా పెరిగే అవకాశముందని అంచనావేస్తున్నారురాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో డెంగ్యూ రోగులు ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స తీసుకుంటున్నారు. హైదరాబాద్‌తో పాటు భద్రాచలం, ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి, ఖమ్మం, వరంగల్ వంటి ప్రాంతాల్లో ఎక్కువ డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి. డెంగ్యూ వ్యాధితో వారు స్థానిక ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. అయితే ఇది డెంగ్యూ ప్రారంభ దశ మాత్రమేనని.. జూలైలో కేసులు పెరుగుతాయని వైద్య నిపుణులు, అధికారులు అంచనావేస్తున్నారు. దాదాపు 5% డెంగ్యూ రోగుల్లో వ్యాధి తీవ్రత ఎక్కువగా కనిపిస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. డెంగ్యూ దోమలు 200 మీటర్ల పరిధిలో ఉండి వ్యాధిని వ్యాప్తి చేస్తాయి. తమ కుటుంబీకులు, స్థానికులు ఎవరికైనా డెంగ్యూ సోకితే.. ప్రజలు తప్పనిసరిగా మున్సిపల్ కార్పొరేషన్‌ను సంప్రదించి డెంగ్యూ కేసులకు సంబంధించి సమాచారం ఇవ్వాలని వైద్యులు సూచిస్తున్నారు. డెంగ్యూ కేసులు పెరుగుతుండటంతో దీన్ని ఎదుర్కొనేందుకు అవసరమైన మందులతో పాటు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్సకు అవసరమైన ఇతర లాజిస్టిక్స్‌ను రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రులకు సమకూర్చుతున్నట్లు అధికారులు తెలిపారు. డెంగ్యూ కేసుల పట్ల ఆందోళన అవసరం లేదని, దీని కట్టడికి అవసరమైన పటిష్ట చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఇంద్రసేన్... కనిపించరేమి...

**హైద్రాబాద్ :**

నల్లు ఇంద్రసేనారెడ్డి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీలో ఓ వెలుగు వెలిగిన నాయకుడు. అప్పట్లో వేళ్లమీద లెక్కపెట్టే బీజేపీ నేతల్లో ఒకరు. గతంలో బీజేపీకి రాష్ట్ర చీఫ్‌గానూ పనిచేశారు ఇంద్రసేనారెడ్డి. ప్రస్తుతం బీజేపీలో ఇతర పార్టీల నాయకుల చేరికలకు సంబంధించిన కమిటీకి ఛైర్మన్‌గా ఉన్నారు. ఇంద్రసేనారెడ్డితోపాటు ఆ కమిటీలో ఏడుగురు పార్టీ నేతలు సభ్యులు. తెలంగాణలో బీజేపీలో ఎవరైనా చేరాలి అని అనుకుంటే ఈ కమిటీ పరిశీలించి నిర్ణయం తీసుకుంటుంది. వచ్చేవారి వల్ల పార్టీకి ఏ మేరకు లాభం.. వాళ్ల బ్యాక్‌గ్రౌండ్.. తదితర అంశాలను వాకబు చేయాల్సిన బాధ్యత ఈ కమిటీదే. ఈ విషయాలలో ఇంద్రసేనారెడ్డి నిక్కచ్చిగా ఉంటారు.. బీజేపీ లైన్‌లో ఆలోచిస్తారు.. ఆయన ఒకే అంటే పార్టీలో ఇంకేవరూ ఊహూ అనబోరని లెక్కలేసుకున్నారు కమలనాథులు. కానీ.. సీన్ రివర్స్. ఆ క్రమంలోనే కాషాయ శిబిరంలో చర్చల్లోకి వస్తున్నారు ఇంద్రసేనారెడ్డి. చేరికల కమిటీ వేసి నెలలు గడుస్తున్నా.. ఇంద్రాసేనారెడ్డి అండ్ బ్యాచ్ చేసింది ఏంటి అంటే..? ఏమీ లేదని చెవులు కొరుక్కుంటున్నారట పార్టీ నేతలు. అయితే ఇంద్రాసేనారెడ్డికి పని అప్పగిస్తే ఖాళీగా ఉండబోరని పార్టీ నేతల అభిప్రాయం. ఆ మేరకు కొంత వర్కవుట్ చేశారని టాక్. బీజేపీలో చేరేవారు ఎవరు? అనే దానిపై ఒక జాబితా సిద్ధం చేశారట. ఆ లిస్ట్‌ను పార్టీ పెద్దల ముందు పెట్టినట్టు తెలుస్తోంది. కానీ.. ఆ పేర్లపై పార్టీలోని కీలక నేతలు పెదవి విరిచినట్టు సమాచారం. కొందరికి ఆ జాబితాలోని పేర్లు నచ్చలేదట. ఒకసారి బీజేపీలోకి వచ్చి వెళ్లిన వారి పేర్లు ఉండటంతో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయట. ఆ విషయంలో తన స్టాండ్‌ను గట్టిగా వినిపించారట ఇంద్రసేనారెడ్డి. బీజేపీలో చేరికలపై జరిగిన వాదోపవాదాలు నేతల మధ్య హీట్ రాజేసినట్టు తెలుస్తోంది. పార్టీ నేతల అభ్యంతరాలను చూసిన తర్వాత.. ఇలా అయితే బీజేపీలో చేరేవారు ఎవరుంటారు అనే ఫీలింగ్‌లో ఇంద్రాసేనారెడ్డి ఉన్నారట. ఈ విషయంలో ఫ్రీ హ్యాండ్ ఇవ్వకపోతే తమ కమిటీ ఎందుకు అని ప్రశ్నిస్తున్నారట. కత్తి డాలు లేని ఈ బాధ్యతలు తనకెందుకు.. వద్దు అని ముఖం మీదే చెప్పేశారట ఇంద్రసేనారెడ్డి. బీజేపీలో చేరేందుకు తన దగ్గరికి వచ్చే నేతలకు ఏం చెప్పాలో తెలియక సతమతం అవుతున్నట్టు తెలుస్తోంది. జిల్లా నాయకులు వచ్చి ఫలానావాళ్లు బీజేపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని చెబితే.. తెగ ఇబ్బంది పడుతున్నారట. ప్రస్తుత పరిస్థితుల్లో చేరికల కమిటీకి ఛైర్మన్‌గా కొనసాగితే.. ఉన్న గౌరవం పోతుందనే ఆందోళనలో ఉన్నారట ఇంద్రసేనారెడ్డి. రాజకీయంగా బదనాం అయిపోతామని టెన్షన్ పడుతున్నారట. మరి.. సీనియర్ బీజేపీ నేత లేవనెత్తిన అంశాలపై పార్టీ పెద్దలు పునారాలోచన చేస్తారో లేక ఇంద్రసేనారెడ్డే తప్పుకొంటారో చూడాలి.

# 100 రోజులకు చేరిన పీపుల్స్ మార్చ్

**హైదరాబాద్ :**

తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, శాసన సభ ప్రతిపక్ష నాయకుడు మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పిపుల్స్ మార్చ్ పాదయాత్ర శుక్రవారంతో వందో రోజులకు చేరింది. రాష్ట్ర రాజకీయాల్లో ఓ బ్రాండ్‌గా ఉన్న ఆయన.. పట్టు విడవని విక్రమార్కుడిలా నడిచిన ఈ పాదయాత్రతో కొత్త ట్రెండ్ సెట్టర్‌గా మారారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ నేతల మధ్య ఐక్యతకు వేదికగా ఆయన చేపట్టిన పిపుల్స్ మార్చ్ నిలిచింది. ముఖ్యంగా విక్రమార్క చేపట్టిన ఈ పాదయాత్రకు కాంగ్రెస్ హైకమాండ్ అనుమతి ఇచ్చిననాటి నుంచి పార్టీలో చేరికల సంఖ్య పెరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు కూడా భట్టి కాంగ్రెస్ పార్టీలో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ముఖ్యంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయంలో భట్టి చీఫ్ విప్‌గా.. ఆ తర్వాత డిప్యూటీ స్పీకర్‌గానూ చేశారు. ఇంకా ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత రెండో ప్రతిపక్ష నేతగా కొనసాగుతున్నారు. ఈ క్రమంలోనే గతేడాది కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర నుంచి స్ఫూర్తి పొందిన విక్రమార్క పిపుల్స్ మార్చ్ పేరుతో పాదయాత్రను ప్రారంభించారు. మార్చి 16న అదిలాబాద్ బోథ్ నియోజకవర్గంలో ప్రారంభమైన ఈ పాదయాత్ర.. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి కొత్త ఊపిరి పోస్తోంది. వందో రోజుకి చేరిన ఈ పిపుల్స్ మార్చ్ పాదయాత్రతో బడుగు బలహీన వర్గాలవారికి భట్టి దగ్గరయ్యారు. భట్టి చేపట్టిన ఈ పాదయాత్రకు లభిస్తున్న విశేష ఆదరణను చూసి కాంగ్రెస్ అధినేత మల్లికార్జున ఖర్గే సహా పలువురు తరలి రావడమే కాక సభల్లో పాల్గొన్నారు. స్వయంగా రాహుల్ గాంధీ కూడా ఈ పాదయాత్ర గురించి ఆడిగి తెలుసుకుంటున్నారు. అంతేనా.. భట్టి తన పాదయాత్రలో భాగంగా పలువురు నాయకులను బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఫలితంగానే ఖమ్మం వేదికగా పలువురు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమయ్యారు

# మీరు రాజకీయాల్లో హీరో కాదు

**కాకినాడ :**



ఎన్నికల బరిలో ఉండాలా వద్దా అనుకునే సమయంలో జనసైనికులతో తిట్టింది తనలో ఉత్సాహం కలిగించిన పవన్‌కు ముద్రగడ ధన్యవాదాలు తెలిపారు. యుద్ధానికి రెడీ అవ్వాలన్న వాతావరణం కల్పించనందుకు సంతోంగా ఉందన్నారు. పవన్‌కు రెండో లేఖలో కీలక అంశాలపై స్పష్టత ఇచ్చారు. కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి సవాల్ చేసినట్టు పోటీకి సిద్ధం కావాలని పవన్‌కు ముద్రగడ సూచించారు. ఏ కారణంతోనైనా అక్కడ చేయబోనని తోక ముడిస్తే పిఠాపురం నుంచి పోటీకి సిద్ధపడాలన్నారు. అలా సిద్ధపడిన తర్వాత తనకు సవాల్ చేస్తే తాను రెడీ అవుతారని చెప్పుకొచ్చారు ముద్రగడ. చేగువేరా ఆదర్శం అంటూ చెప్పుకునే పవన్ కల్యాణ్... గుండెల నిండా ధైర్యం ఉంటే రెండింటిలో ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలన్నారు. జనసైనికులు బూతులు తిడుతూ మెసేజ్‌లు పెట్టినంత మాత్రాన తాను భయపడి పోయి లొంగిపోయే ప్రసక్తి లేదన్నారు. డోంట్ కేర్ అంటూ... ఎప్పటికీ మీ మోచేతి కింద నీళ్ళు తాగడం లేదని తాగబోనని చెప్పారు. ఎప్పుడూ తాను పవన్ కల్యాణ్‌కు వ్యతిరేకంగా స్టేట్‌మెంట్స్ ఇవ్వలేదని అయినా తనను కాకినాడ ఎమ్మెల్యేలను తిట్టిపోశారని విమర్శించారు ముద్రగడ. అలా ఫ్యాన్స్‌తో తిట్టించడం వల్ల మీరు పెద్ద హీరో అనుకుంటున్నరాని... సినిమాల్లోనే హీరో తప్ప రాజకీయాల్లో కాదన్న విషయాన్ని గ్రహించాలన్నారు. అసలు తనను పవన్ గానీ, వారి అభిమానులు కానీ తిట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు ముద్రగడ. డబ్బు ఉందని అభిమానులతో తిట్టించారా అని నిలదీశారు. తాను ఓ అనాథ అని ఏమన్నా పడతామనే గర్వమా అని అడిగారు. వంగవీటి రంగా హత్య తర్వాత చాలా మందిని జైల్లో పెట్టారని వాళ్లను ఎప్పుడైనా పవన్ పరామర్శించారా అని క్వశ్చన్ చేశారు. వారికి బెయిల్ ఇప్పించే ప్రయత్నం చేశారని అని ప్రశ్నించారు. మొన్నటికి మొన్న 2016లో జరిగిన తుని సభ తర్వాత పెట్టిన కేసులపై ఎందుకు మాట్లాడలేదన్నారు. ఈ సంఘటనల్లో ఎవరి పాత్ర ఏంటీ అందరికీ తెలుసు అన్నారు ముద్రగడ. కులం కోసం తాను ఏమీ చేయనట్టు కులాన్ని ఉపయోగించుకొని ఎదిగినట్టు ఉద్యమాన్ని అమ్మేసినట్టు దుష్ప్రచారం చేస్తున్నారని ఇవి సినిమా డైలాగ్‌లను మరిపించిందన్నారు. గోచీ, మొలతాడు లేని వారితో తిట్టించడం మగతనం కాదన్నారు. దమ్ముధైర్యం ఉంటే నేరుగా తన పేరును ఉపయోగించి మీరే తిట్టాలని పవన్‌కు సవాల్ చేశారు. దానికి తాను సమాధానం చెబుతానన్నారు. కాపుల గురించి ఎప్పుడూ ఆలోచన చేయని పవన్ కాపుల గురించి మాట్లాడే హక్కులేదని విమర్శించారు. ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి ఫ్యామిలీతో తనకు ఉన్న అనుసంబంధం ఇప్పటిది కాదన్నారు ముద్రగడ. పవన్ కల్యాణ్ కోసం ఆ బంధాన్ని వదులుకోలేనన్నారు. దీనిపై అభిమానులతో తిట్టించినా డోంట్ కేర్ అన్నారు. నేనేమీ పవన్ కల్యాణ్ బానిస కాదని స్పష్టం చేశారు. 2019 ఎన్నికల ముందు తోట త్రిమూర్తులు, ఆమంచి కృష్ణమోహన్ తనను కలిశారని.. పవన్ గురించి చాలా సమయం మాట్లాడారన్నారు. అలాంటి వారిని కూడా ఓడించాలని పవన్ ప్రచారం చేశారని మండిపడ్డారు. తాను పవన్ యాత్రకు వెళ్లి ఆయన కాళ్లు మొక్కకపోవడం వల్లే తిడుతున్నారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వాటికి భయపడి తాను లొంగిపోబోనని పోరాడుతూనే ఉంటానన్నారు.

# సిగ్నల్స్ వద్ద ఆత్రం పనికి రాదు

## సజ్జనార్ కామెంట్స్

**హైదరాబాద్**

సిగ్నల్స్ వద్ద ఆత్రం ఏమాత్రం పనికి రాదని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ సూచిస్తున్నారు. ట్విట్టర్ వేదికగా ఓ వీడియోను షేర్ చేశారు. అందులో బైక్ పై వెళ్తున్న ఓ జంట సిగ్నల్ క్రాస్ చేయబోతుండగా.. లారీ కిందకు చొచ్చుకుపోయారు. అదృష్టవశాత్తు వారికి ఎలాంటి ప్రమాదమూ జరలేదు. అయితే ఇదంతా అక్కడే ఉన్న సీసీటీవీలో రికార్డు కాగా... వీసీ సజ్జనార్ ట్విట్టర్ ద్వారా నెటిజెన్లతో పంచుకున్నారు. అందరికి వీరిలా అదృష్టం ఉండదని.. సిగ్నల్స్ వద్ద ఏమాత్రం ఆత్రం పనికి రాదని వివరించారు. అలాగే రహదారులపై లేన్ డ్రైవింగ్‌ను విధిగా పాటించాలని సూచించారు. ఇలా అడ్డదిడ్డంగా వెళ్లి రోడ్డు ప్రమాదాలకు కారణమై విలువైన ప్రాణాలను పోగొట్టుకోకండని హితవు పలికారు. రహదారుల వెంట పిల్లలను తీసుకెళ్లినప్పుడు.. తల్లిదండ్రులు చాలా అప్రమత్తంగా ఉండాలని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ సూచిస్తున్నారు. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా వారి ప్రాణాలకే ప్రమాదం అని చెప్పుకొచ్చారు. ట్విట్టర్ వేదికగా ఓ వీడియోను షేర్ చేశారు. అందులో ఓ పాప రోడ్డు దాటేందుకు పరిగెట్టగా.. బైక్ ఢీ కొడుతుంది. ఆ వెంటనే మరో బైక్ కూడా పాపను ఢీకొట్టింది. ఆమె అక్కడే పడిపోతుంది. ఈ విషయం గుర్తించిన ఆమె తల్లి వెళ్లి పాపను ఎత్తుకోగా.. కాసేపటికి ఆమె స్పృహలోకి వస్తుంది. అయితే అందరికీ ఈ చిన్నారిలా అదృష్టం వరించదని చెబుతూ.. తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని వీసీ సజ్జనార్ వివరించారు. వారం రోజుల క్రితం అంటే జూన్ 16వ తేదీనాడు ములుగు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చేసుకుంది. భార్యా, ఇద్దరు పిల్లలను బైక్ పై ఎక్కించుకొని అజాగ్రత్తగా వాహనం నడిపిన ఓ వ్యక్తి ఆర్టీసీ బస్సును ఢీకొట్టాడు. ఈ ఘటనలో పిల్లలిద్దరూ అక్కడికక్కడే చనిపోయారు. ఈ విషయాన్ని కూడా వీసీ సజ్జనార్ ట్విట్టర్ ద్వారా వివరిస్తూ.. వాహనాలు నడిపేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని చెప్పారు.

## పురుషోత్తపురం చెక్ పోస్టు వద్ద గంజాయి అమ్మకాలు

**ఇచ్చాపురం**

ఇచ్చాపురం మండలం పురుషోత్తపురం చెక్ పోస్టు వద్ద రెండు దుకాణాల్లో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ మేరకు ఇద్దరు మహిళలు నుండి అక్రమంగా విక్రయాలకు నిల్వ ఉంచిన సుమారు 13 కిలోల గంజాయిని స్వాధీనం చేశారు. అనంతరం ఇద్దరు మహిళలు వారి నివాస గృహాల్లో కూడా తనిఖీలు నిర్వహించారు. సుమారు 87 కిలోల గంజాయిని, ఒక కిలో ఓపియం ను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు మహిళలపై కేసు నమోదు చేశారు.

మొత్తం 101.03 కిలోల గంజాయి మరియు 1.031 కిలోల ఓపియం ను స్వాధీనం చేసుకున్న సెబ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక అభినందించారు.యువత గంజాయి వంటి మత్తు వ్యసనాలకి అలవాటు పడి వారి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని ఎస్పీ హితవుపలికారు. గంజాయి, నాటుసారా అక్రమరవాణా,విక్రయాలు కేసుల్లో ఉన్న నిందితులపై నిఘా పెట్టడం, వారికి కౌన్సెలింగ్ నిర్వహించడం ద్వారా మహిళ పోలీసులు, క్యాంపస్ కాప్స్, జాగృతి కార్యక్రమాల్లో భాగస్వాములైన వారితో ముందస్తు సమాచారాన్ని సేకరించడం ద్వారా జిల్లాను నాటుసారా, గంజాయి రహితంగా చేసేందుకు కృషిచేస్తున్నట్లు ఎస్పీ వివరించారు.గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. అటువంటి చర్యలకు పాల్పడే వారి వివరాలను పోలీసులకి తెలియజేయాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలియజేశారు.

## కావలిలో మలయాళీ వ్యక్తి సెల్ఫీ ఆత్మహత్య

**కావలి**

కావలి ముసునూరు లో ఉన్న మందాటి చెరువు దగ్గర బుధవారం రోజు ఆసిఫ్ అనే వ్యక్తి మందాటి చెరువు పక్కనే ఉన్న ఒక అబ్బాయి దగ్గరికి వెళ్లి సెల్ ఇస్తావా ఫోన్ చేసుకోవాలని చెప్పి అడిగాడు కానీ నువ్వు ఎవరో నాకు తెలియదు నేను సెల్ ఇవ్వను నీవు ఎవరికంటే వాళ్లకు చేస్తావని అడిగాడు. లేదు సెల్ ఇవ్వు అని ఇవ్వకపోతే నేను చేయి కోసుకుంటానని చెప్పి పక్కనే ఉన్న చాకు తో చెయ్యి కోసుకున్నాడు. అతను భయపడి సెల్ ఇచ్చాడు. సెల్ ఫోన్ తీసుకొని ఫోన్ మాట్లాడుతున్న అని పైకి చెరువు పైకి ఎక్కి సెల్ఫీ తీసుకొని మలయాళం లో మాట్లాడి వెళ్లిపోయాడు. అందులో నుంచి ఒక నెంబర్కు డయల్ చేసి ఆ నెంబర్ ఫోన్ ఎత్తకపోతే వదిలేసి వెళ్ళిపోయాడు. తర్వాత ఈరోజు చెరువులో శవం తేలి ఉన్నది. అక్కడ స్థానికులు వాకింగ్ చేసుకుంటే వాళ్ళు వచ్చి పోలీసులకు సమాచారం ఇవ్వగా. పోలీసులు వెళ్లి కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి విచారిస్తున్నారు.

. కేరళ రాష్ట్రము మలపురం జిల్లా తావనూరు గ్రామమము నకు చెందిన ఆసిఫ్ గా గుర్తించారు. కావలి రూరల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సిబ్బంది అప్రమత్తతతో బాలుడిని కాపాడగలిగాం

**తిరుమల**

తిరుమలలో పులి దాడిలో గాయపడిన బాలుడిని టీటీడీ ఈవో ధర్మారెడ్డి పరామర్శించారు. బాలుడికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. నడక మార్గంలో బాలుడు తాతతో కలిసి వెళుతుండగా చిరుత దాడి చేసిందని ఈవో చెప్పారు. అయిదుగురు పోలీసులు అరుస్తూ ఫారెస్ట్ లోకి పరిగెత్తారు. రీగా శబ్దాలు చేయడంతో చిరుత భయపడి బాలుడిని వదిలి వెళ్లిపోయిందని తెలిపారు. సిబ్బంది అప్రమత్తలతోనే బాలుడిని కాపాడగలిగామని వెల్లడించారు. తిరుమల నడక మార్గంలో భక్తుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని టీటీడీ ఈవో ధర్మారెడ్డి తెలిపారు. ఐదేళ్ల బాలుడిపై చిరుత దాడి బాధాకరమని అన్నారు. నడక మార్గంలో భక్తులు గుంపులు గుంపులుగా వెళ్లేలా జాగ్రత్తలు తీసుకుంటామని వెల్లడించారు. చిరుత దాడి చేసిన మెట్ల మార్గంలో ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. కాలినడక మార్గంలో భక్తులను యధావిధిగా అనుమతిస్తున్నట్లు ప్రకటించారు..

# తెలంగాణ కాంగ్రెస్ దే..

### మరో 3 రాష్ట్రాల్లో బీజేపీ లేకుండా చేస్తాం

**పాట్నా:**

పాట్నా వేదికగా బీహార్ సీఎం నితీష్ కుమార్ నేతృత్వంలో జరుగుతున్న విపక్షాల సమావేశానికి కాంగ్రెస్ తరుపున రాహుల్ గాంధీ, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరయ్యారు. పాట్నా చేరుకున్న వీరిద్దరు అక్కడి కాంగ్రెస్ శ్రేణుల్ని ఉద్దేశించి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో విజయం సాధిస్తామని.. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో బీజేపీ కనిపించకుండా చేస్తామని రాహుల్ గాంధీ అన్నారు. పేదల పక్షాన కాంగ్రెస్ నిలబడుతోందని.. ఇద్దరుముగ్గురు కోసమే బీజేపీ పనిచేస్తుందని విమర్శించారు.విద్వేషాన్ని, హింసను వ్యాప్తి చేసి దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు బీజేపీ కృషి చేస్తోంది. మేము ప్రేమను పంచడానికి మరియు ఏకం చేయడానికి కృషి చేస్తున్నాము. ప్రతిపక్షాలు ఈరోజు ఇక్కడికి వచ్చాయి, కలిసి బీజేపీని ఓడిస్తాం అని ఆయన అన్నారు. భారతదేశంలో భావజాల యుద్ధం నడుస్తోందని.. ఒక వైపు కాంగ్రెస్ 'భారత్ జోడో' సిద్ధాంతం.. మరోవైపు ఆర్ఎస్ఎస్, బీజేపీల గురించి 'భారత్ తోడో' సిద్ధాంత ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏ బీహార్ రాష్ట్రంలో ఉందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.ఇకవేళ బీహార్ రాష్ట్రంలో కాంగ్రెస్ గెలిస్తే.. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ గెలుస్తుందని పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. భారతదేశాన్ని కలిపి ఉంచేందుకు, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలు మద్దతు ఇవ్వాలని అన్నారు. 2024 ఎన్నికల్లో బీజేపీని ఎదుర్కొనేందుకు 15కు పైగా విపక్షాలు పాట్నాలో సమావేశమయ్యాయి. 2024 లోక్ సభ ఎన్నికల్లో ఉమ్మడి కార్యాచరణతో ముందుకు వెళ్లాలని ప్రతిపక్షాలు భావిస్తున్నాయి. ఎన్డీయేతర విపక్షాలు అన్ని ఈ సమావేశానికి హాజరయ్యాయి. పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు.. మమతా బెనర్జీ, స్టాలిన్, కేజ్రీవాల్, భగవంత్ మాన్, హేమంత్ సొరెన్ హాజరయ్యారు. వీరితో పాటు కీలక నేతలు అఖిలేష్ యాదవ్, మహబూబా ముఫ్తీ, శరద్ పవార్, ఆదిత్య థాక్రే, సంజయ్ రౌత్ మొదలైన వారు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లలో దారుణం

**విజయవాడ:**

ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లలో దారుణం చోటు చేసుకుంది. జ్యోతి అనే వివాహితను అత్తింటి వారు దారుణంగా చంపేశారు. ఆమె తినే కూరలో విషం కలిపి హత్య చేశారు. భర్త, మరిది, అత్త కలిసి ఈ దారుణానికి ఒడిగట్టారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.కంచికచర్లకు చెందిన వ్యక్తితో జ్యోతికి వివాహం జరిగింది. వివాహం తరువాత జ్యోతి అత్తింట్లోనే ఉంటుంది. అయితే, కొన్నాళ్లుగా భర్త, అత్త, మరిది కలిసి జ్యోతిని వేధింపులకు గురి చేస్తున్నారు. ఈ క్రమంలో.. వారు ఆమెను చంపాలని ప్లాన్ వేశారు. జ్యోతి తినే కూరలో విషం కలిపారు. తీవ్ర అస్వస్థకు గురైన జ్యోతిని స్థానికులు ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ.. అత్తింటి వాళ్లు కూరలో విషం కలిపారని జ్యోతి వాంగ్మూలం ఇచ్చింది. ఆ తరువాత చికిత్స పొందుతూనే ప్రాణాలు కోల్పోయింది. పాయిజన్ కారణంగానే జ్యోతి చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు.జ్యోతి వాంగ్మూలం, వైద్యుల ధృవీకరణ మేరకు.. కేసు నమోదు చేసుకున్నారు పోలీసులు. భర్త, మరిది, అత్తను అదుపులోకి తీసుకున్నారు. తమ బిడ్డను పొట్టనబెట్టుకున్న నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ జ్యోతి కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# బీర్పూర్ ఎంపిడివో హఠాన్మరణం

**జగిత్యాల**

జిల్లా లోని బీర్పూర్ ఎంపిడివో కరివేద మల్లారెడ్డి (55) శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన కరీంనగర్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యుల ద్వారా తెలిసింది. కరీంనగర్ కు చెందిన ఎంపీడీవో మల్లారెడ్డి జగిత్యాల పట్టణంలోని గౌతమ ఆశ్రమ పాఠశాల కు సమీపంలో అద్దెకు ఉంటున్నారు . రెండు రోజుల క్రితం వరకు విధుల్లో ఉన్న ఎంపిడివో మరణ వార్త తెలుసుకున్న జిల్లాలోని తోటి ఎంపిడివో లు, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులుగ్భ్రాంతికి గురయ్యారు.ఎంపిడివో మృతి పట్ల సంతాపం తెలిపిన జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంతకొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న బీర్పూర్ ఎంపిడివో కరివేద మల్లారెడ్డి శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందారు.ఎంపిడివో మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తు వారి పవిత్ర ఆత్మ కి శాంతి చేకూరాలని జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత -సురేష్ అన్నారు.వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ఆమే పేర్కొన్నారు.

## లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టమ్ ప్రారంభం

**మహబూబాబాద్**

తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ కోర్ట్ ప్రాంగణంలో "లీగల్ ఎయిడ్ డిపెన్స్ కౌన్సెల్" కార్యాలయాన్ని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్.శ్రీ ఉజ్జల్ భుయాన్ , జస్టిస్. నవీన్ రావు మరియు జస్టిస్ తుకారాంజీ వర్చువల్ ప్రారంభించారు. అనంతరం జిల్లా జడ్జి చంద్రశేఖర్ ప్రసాద్, అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్, గోవర్ధన్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ పింకేశ్వర్ లు లీగల్ ఏయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కార్యాలయం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, సంబంధిత లీగల్ టీమ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం జిల్లా జడ్జి చంద్రశేఖర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికీ న్యాయ సలహాలు, న్యాయ సహాయం ఉచితంగా అందించేందుకు ఈ లీగల్ ఏయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టమ్ ప్రారంభం చేసుకోవడం జరిగిందని తెలంగాణలోని పదిహేడు జిల్లాలలో నేడు ఒకేసారి ప్రారంభించారని మహబూబాబాద్ జిల్లాకు చెందిన వారు ఈ సేవలను ఏలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేకుండా ఉచితంగా ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఏపీలో జులై 1 నుంచి సచివాలయాల వద్ద ప్రత్యేక క్యాంపులు

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జులై 1 నుంచి గ్రామ, వార్డు సచివాలయాల వద్ద ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేయనున్న ఈ క్యాంపులలో 11 రకాల సేవలు, ధ్రువీకరణ పత్రాలను జారీ చేయాలని నిర్ణయించింది. ఈ క్యాంపుల్లో ఎలాంటి ఫీజులు వసూలు చేయకుండానే అర్హులకు సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. 'జగనన్నకు చెబుదాం'కు అనుబంధంగా సమస్యల పరిష్కారానికి నాలుగు వారాల పాటు ఈ క్యాంపులు నిర్వహించనున్నట్లు పేర్కొంది.ఈ క్యాంపుల ఏర్పాటుకు సంబంధించి గ్రామ, వార్డు సచివాలయాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 24 నుంచి వలంటీర్లు, సచివాలయాల సిబ్బంది ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు.కుల, నివాస ధ్రువీకరణ సర్టిఫికెట్లతో పాటు ఆదాయ ధ్రువీకరణ, డేట్ ఆఫ్ బర్త్, మరణ ధ్రువీకరణ, మ్యుటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్, మ్యుటేషన్ ఫర్ కరక్షన్స్, మ్యారేజ్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డులో మొబైల్ నంబర్ అప్‌డేట్, కౌలు గుర్తింపు కార్డులు (సీసీఆర్‌సీ), కొత్త రేషన్‌కార్డు లేదా రేషన్‌కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో సభ్యుల పేర్ల తొలగింపు వంటి 11 సర్వీసులు ఈ క్యాంపులలో ఉచితంగా అందజేస్తారు. వినతుల స్వీకరణ, రిజిస్ట్రేషన్లు, వెరిఫికేషన్, సర్వీసు రిక్వెస్టులకు వేరువేరు డెస్క్‌లను ఏర్పాటు చేస్తారు. అయితే, మ్యుటేషన్ ఆఫ్ ట్రాన్సాక్షన్‌కు సంబంధించి పాస్ పుస్తకాల జారీకి స్టాట్యుటరీ చార్జీలు చెల్లించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు.

## వెనుకబడిన వర్గాలను చిన్న చూపు చూస్తున్న ప్రభుత్వాలు

**నల్లగొండ :**

బీ.సీ.లు, మైనారిటీలు, రాజకీయంగా, సామాజికంగా, వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నాయని బీ.సీ. సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. ఖదీర్ అన్నారు.కేంద్ర ప్రభుత్వం చట్ట సభలోబీ.సీ.లకు , మైనార్టీలకు ప్రాధాన్యతను కల్పించారు. రాష్ట్ర జాబితాలో ఉన్నటువంటి కులాల పేర్లను కాకుండా కేంద్ర జాబితాలో లేని పేర్లను ఓ.బీ.సీ .జాబితాలో కలపాలన్నారు. బీ.సీ.లకు మైనారిటీలకు, సంక్షేమ పథకాలపై ప్రభుత్వాలు పెద్దపీట వేయాలన్నారు. బీ.సీ.కులాల్లో ఉన్నటువంటి దూదేకుల కులాన్ని బి.సి. ఈ. జాబితాలో చేర్పించాలన్నారు దూదేకుల కులం లో ఆర్థికంగా సామాజికంగా, రాజకీయ రంగంలో వెనుకబడి ఉన్నారు. అంతే కాకుండా ప్రైవేట్



పాఠశాలల్లో చదువుకున్నటువంటి విద్యార్థులకు అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు యాజమాన్యం పై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ప్రైవేటు పాఠశాలలో అర్హులైన ఉపాధ్యాయులచే విద్య బోధన చేయించి విద్య యొక్క ప్రావీణ్యతను పెంచాలని ప్రైవేటు పాఠశాల యాజమాన్యాన్ని కోరారు. బీ.సీ.కులాలకు లక్ష రూపాయల కులవృత్తుల సహాయం తేదీని పొడిగించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కు విజ్ఞప్తి చేసారు.

# కల్యాణ లక్ష్మి' దేశానికే ఆదర్శం

**కోరుట్ల**

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు దేశానికే ఆదర్శమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల డా.సంజయ్ అన్నారు..పేదింటి ఆడపిల్ల పెళ్లి ఖర్చుల భారాన్ని తగ్గించి తల్లి దండ్రులకు ఆసరాగా నిలిచి కుటుంబానికి అండగా ఉండాలని కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన కళ్యాణ లక్ష్మి పథకంలో భాగంగా కోరుట్ల పట్టణంలో మంజూరైన 20 లక్షల 2 వేల 320 రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను శుక్రవారంస్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ఈ పథకం పేరు ఏంటి ఆడబిడ్డలకు వరం లాంటిది అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో ఇలాంటి పథకం లేదన్నారు..ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీద పవన్, ప్రధాన కార్యదర్శి గుడ్ల మనోహర్, ఇతర కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కంటైనర్, కారు ఢీ-ఒకరు మృతి

**నెల్లూరు**

చెన్నై కలకత్తా జాతీయ రహదారి పై నెల్లూరు జిల్లా మనుబోలు మండల పరిధిలోని కాగితాల పూరు క్రాస్ రోడ్ వద్ద అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలం నాగేండ్ల గ్రామానికి చెందిన 45 సంవత్సరాలు వయస్సు కలిగిన కయ్యాల ప్రసన్నాంజనేయులు మృతి చెందగా ఎనిమిది మందికి గాయాలయ్యాయి . ప్రసన్నాంజనేయులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి మనుబోలు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు .

మనుబోలు పోలీసుల సమాచారం మేరకు బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలం నాగేండ్ల గ్రామానికి చెందిన కయ్యాల ప్రసన్నాంజనేయులు మరియు అదే గ్రామానికి చెందిన కోటేశ్వరరావు ల కుటుంబాలు కారులో తిరుమల కు వెళ్లి తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా చెన్నై కలకత్తా జాతీయ రహదారి పై నెల్లూరు జిల్లా మనుబోలు మండల పరిధిలోని కాగితాల పూరు క్రాస్ రోడ్ వద్ద గురువారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు లారీ కంటైనర్ ను కారు ఢీకుంది దీంతో ప్రసన్నాంజనేయులు అక్కడికక్కడే మృతి చెందగా గాయపడిన మిగిలిన వారిని చికిత్స నిమిత్తం నెల్లూరుకు తరలించారు . మనుబోలు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు .

## బస్సు డిపో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**నరసాపురం**

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం బస్టాండ్ ఆధునీకరణలో భాగంగా నాలుగు కోట్ల 80 లక్షల రూపాయలతో పూర్తిస్థాయి అభివృద్ధి కార్యక్రమానికి నరసాపురం ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు ఈరోజు 80 లక్షల రూపాయలతో డిపో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె.వి. రావు వైసిపి నాయకులు వై కె ఎస్. మరియు డిపో మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులపట్ల సఖ్యతగా వుండాలి

**గూడూరు**

హాస్పటల్ కి వచ్చే రోగుల పట్ల సిబ్బంది సఖ్యతగా ఉంటూ వైద్య సేవలు అందించాలని ప్రతి నెల హాస్పటల్ పరిస్థితిపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందని గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ వెల్లడించారు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ను ఆర్డీవో కిరణ్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు సిబ్బందితో సమావేశం నిర్వహించారు పలు సూచనలు తెలియజేశారు ఆర్డీవో కిరణ్ కుమార్ మాట్లాడుతూ రోగుల పట్ల సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఫిర్యాదులు రావడంతో హాస్పిటల్ ఆకస్మిక తనికి నిర్వహించి సిబ్బందితో మాట్లాడడం జరిగిందని తెలిపారు రోగుల పట్ల సఖ్యతగా ఉంటూ వారికి సమాచారాన్ని అందించి వైద్య సేవలు అందించాలని ఆదేశించామని త్వరలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని అన్నారు ప్రతి నెల హాస్పిటల్ పరిస్థితులపై సమీక్ష సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు ఈ సమావేశంలో సూపర్డెంట్ ఎస్కె షరీనా హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు .

## తిరుమలపాలెంలో మహిళల నిరసన

**ద్వారకా తిరుమల**

:ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండలం తిరుమలంపాలెం లో మహిళలు ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఆందోళన బాట పట్టారు. తమకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని ధర్నా చేపట్టారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. వారికి ఏం సమాధానం చెప్పాలో తెలియక అధికార పార్టీ నేతలు తలలు పట్టుకుంటున్నారు. తిరుమలం పాలెం పంచాయతీలో అర్హులకు గతంలోనే ఇళ్ల స్థలాలు మంజూరయ్యాయి. అయితే మంజూరై సంవత్సరాలు గడుస్తున్నా స్థలాలు ఎందుకు చూపించడం లేదని మహిళలు ప్రశ్నిస్తున్నారు. ఒక్కో ఇంటిలో నాలుగైదు కుటుంబాలు కలిసి ఉంటున్నామని, అయితే ఇప్పటికే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు కేటాయించి ఇల్లు కట్టిస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెప్తుందని, కానీ ఇక్కడ చేసింది ఏమీ లేదని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు నాయకులు తక్షణమే స్పందించి తమకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, లేనిపక్షంలో ఇక్కడే బైఠాయించి ఆందోళనను తీవ్రతరం చేస్తామని మహిళలు హెచ్చరించారు.

## యువతి ఆత్మహత్య యత్నం

**కాకినాడ**

కాకినాడ లో ఒక యువతి ఆత్మహత్యాయత్నం చేసింది. స్థానిక డిమార్ట్ దగ్గర్లో ఉన్న పెట్రోల్ బంక్ లో పనిచేస్తున్న యువతిపై యాజమాన్యం నగదు చోరీ ఆరోపణ చేసింది. పెట్రోల్ బంకు యాజమాన్యం బలవంతంగా అమ్మాయితో బాండ్ పేపర్లు పై సంతకం తీసుకున్నారని బాధితురాలి ఆరోపణ. డబ్బులు ఎప్పుడు కడతావని ఇంటికి వెళ్లి బెదిరించి నీ భర్తను నిన్ను హతమార్చుతాని బెదిరింపులు చేస్తున్నారని ఆమె అంటోంది. ఆమె ప్రస్తుతం జిజిహెచ్ లో చికిత్స పొందుతోంది.

## ఒంగోలులో ఏసిబి దాడులు

**ఒంగోలు**

ఒంగోలు లో అవినీతీ నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. హౌసింగ్ కార్పొరేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చెంచు ఆంజనేయులు గృహాలపై ఏసిబి సోదాలు జరిపింది. ఒంగోలు ,మేదరమెట్ల చీరాల ,గుంటూరు, చీరాల, దైవలరావూరు లలో ఆయన ఇళ్లపై ఏసీబీ దాడులు జరిగాయి. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారని సమాచారంతో ఏసీబీ తనిఖీలు జరిగాయి.

# జూలై 7న "సర్కిల్"విడుదల



వైవిధ్యమైన చిత్రాల రూపకర్తగా పేరున్న దర్శకుడు నీలకంఠ కొంత విరామం తర్వాత రూపొందించిన సినిమా "సర్కిల్". ఈ చిత్రంలో సాయి రోనక్, బాబా భాస్కర్, అర్షిణ్ మెహతా,రిచా పనై కీలక పాత్రల్లో నటించారు. ఆరా ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఎమ్.వి శరత్ చంద్ర, టి సుమలత అన్నిత్ రెడ్డి, వేణుబాబు అడ్డగడ నిర్మించారు. సరికొత్త థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ చిత్రాన్ని జూలై 7న విడుదల చేస్తున్నట్లు చిత్రబృందం వెల్లడించారు.ఒక ఫొటోగ్రాఫర్ జీవితం చుట్టూ అల్లుకున్న కథతో "సర్కిల్" సినిమా తెరకెక్కింది. తన జీవితంలో శత్రువులెవరో, మిత్రులెవరో తెలియని సందిగ్ధంలో కథానాయకుడు ఏం చేశాడనేది ఆసక్తికరంగా చూపించబోతున్నారు దర్శకుడు నీలకంఠ. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదల చేసిన పాటలు, టీజర్ కు మంచి స్పందన వస్తోంది. సినిమా కూడా ప్రేక్షకాదరణ పొందుతుందని చిత్రబృందం నమ్మకంగా చెబుతున్నారు.

సాయి రోనక్, బాబా భాస్కర్, అర్షిణ్ మెహతా,రిచా పనై, నైనా , పార్థవ సత్య తదితరులు ఇతర పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ : రంగనాథ్ గోగినేని, ఎడిటర్ : మధు రెడ్డి, సంగీతం : ఎన్.ఎస్ ప్రశు, నిర్మాతలు : ఎమ్.వి శరత్ చంద్ర, టి సుమలత అన్నిత్ రెడ్డి, వేణుబాబు అడ్డగడ, రచన, దర్శకత్వం : నీలకంఠ, పీఆర్వో – జీఎస్కే మీడియా

# మధుర క్షణాలను మరచిపోలేను



మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్, ఉపాసన దంపతులకు జూన్ 20న పాప పుట్టిన సంగతి తెలిసిందే. అపోలో డాక్టర్ల పర్యవేక్షణలోనే తల్లీ, బిడ్డ ఉన్నారు. పాప పుట్టిన మూడో రోజున హాస్పిటల్ నుంచి ఉపాసన డిశ్చార్జ్ అయ్యి.. మొయినా బాద్‌లోని తన తల్లి ఇంటికి బయలు దేరారు. ఈ సందర్భంగా జరిగిన పాత్రికేయుల సమావేశంలో..రామ్ చరణ్ మాట్లాడుతూ ""పాప జూన్ 20న తెల్లవారు జామున పుట్టిన సంగతి తెలిసిందే. ఉపాసన, పాప రికవర్ కావటంతో హాస్పిటల్ నుంచి ఇంటికి వెళుతున్నాం. డాక్టర్ సుమన, డాక్టర్ రుమ, డాక్టర్ లత, డాక్టర్ సుబ్బారెడ్డి, డాక్టర్ అమితా ఇంద్రసేన, తేజస్విగారు సహా ఎంటైర్ అపోలో టీమ్‌కి థాంక్స్. చాలా బాగా చూశారు. మేమెంతో లక్కీ. ఎలాంటి ఇబ్బందులు లేవు. ఉపాసన, పాప ఇద్దరూ క్షేమంగా ఉన్నారు. ఇంత మంచి డాక్టర్స్ టీమ్ కుదిరారు కాబట్టి ఎలాంటి భయం లేదు. అలాగే మా అభిమానుల ప్రార్థనలు, వాళ్లు చేసిన పూజలు గురించి ఎంత చెప్పినా తక్కువే. వాళ్లను ఎప్పటికీ మరచిపోలేను. ఇంతకన్నా వాళ్ల దగ్గర నుంచి నేనేం అడుగుతాను. అలాగే అన్నీ దేశాల నుంచి మా శ్రేయోభిలాషులు, ఇతరులు ఆశీస్సులు అందించారు. సందర్భంగా మీడియా మిత్రులందరికీ థాంక్స్. మీరందరూ అందించిన బ్లెస్సింగ్స్ మా పాపకు ఎప్పుడూ ఉంటాయి. ఇంతకన్నా మధుర క్షణాలను మరచిపోలేను. మీ అభిమానం చూస్తుంటే మాటలు రావటం లేదు. ఈ అభిమానం మా పాపకు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. 21వ రోజు పాపకు పేరు పెడదామని అనుకుంటున్నాను. నేను, ఉపాసన ఓ పేరు అనుకున్నాం. తప్పకుండా అది అందరికీ తెలియజేస్తాను. చాలా సంవత్సరాలుగా మేం ఎదురు చూస్తున్న మంచి సమయం ఇది. అందరం చాలా సంతోషంగా ఉన్నాం. దేవుడు ఆశీస్సులు మాకు దొరికాయి. చెప్పలేనంత ఆనందంగా ఉంది. మళ్లీ అందరికీ థాంక్స్" అన్నారు.

# అన్నపూర్ణ ఫోటో స్టూడియో"టీజర్ విడుదల



చైతన్య రావ్, లావణ్య జంటగా నటించిన సినిమా "అన్నపూర్ణ ఫోటో స్టూడియో". మిహిరా, ఉత్తర, వైవా రాఘవ, లలిత్ ఆదిత్య ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని బిగ్ బెన్ సినిమాస్ పతాకంపై యష్ రంగినేని నిర్మించారు. చెందు ముద్దు దర్శకత్వం వహించారు. "అన్నపూర్ణ ఫోటో స్టూడియో" సినిమా జూలై 21న విడుదలకు సిద్ధమవుతోంది. తాజాగా చిత్ర టీజర్ ను స్టార్ డైరెక్టర్ మారుతి విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు మారుతి మాట్లాడుతూ – ఓ పిట్టకథ సినిమా స్క్రీన్ ప్లే చూసినప్పటి నుంచి చెందు ముద్దు వర్కింగ్ స్టైల్ ఇంప్రెస్ చేసింది. అప్పటి నుంచి తను నాతో ట్రావెల్ అవుతున్నాడు. త్వరలో మా సంస్థలో సినిమా చేయబోతున్నాడు. "అన్నపూర్ణ ఫోటో స్టూడియో" సినిమాను కూడా చెందు 80, 90 బ్యాక్ డ్రాప్ లో నేటివిటీ ఎక్కడా మిస్ కాకుండా యూనిక్ గా తెరకెక్కించాడు. లావణ్య, చైతన్య ప్రామిసింగ్ గా నటించారు. ఇలా క్రియేటివిటివ్ గా, ప్యాషన్ గా రూపొందించే చిత్రాలు చాలా తక్కువగా ఉంటాయి. టీజర్ చూస్తే ఇదొక క్వాలిటీ ఫిల్మ్ అనిపిస్తోంది. సినిమా సక్సెస్ కావాలని కోరుకుంటున్నా. అన్నారు.

హీరో చైతన్య రావ్ మాట్లాడుతూ – మా చిత్ర టీజర్ ను సక్సెస్ ఫుల్ డైరెక్టర్ మారుతి రిలీజ్ చేయడం సంతోషంగా ఉంది. టీజర్ నుంచి మా "అన్నపూర్ణ ఫోటో స్టూడియో" సినిమా ఎలా ఉండబోతుందో అర్థమవుతుంది. మా సినిమాలోని బ్యూటీ చూడబోతున్నారు. కోనసీమ, కేరళలోని అందమైన లొకేషన్స్ లో షూటింగ్ చేశాం. మా చిత్ర పాటలకు ఇప్పటికే మంచి స్పందన వస్తోంది. టీజర్ ను హిట్ చేస్తారని కోరుకుంటున్నాం. అన్నారు.హీరోయిన్ లావణ్య మాట్లాడుతూ – మా సినిమా పాటలను సూపర్ హిట్ చేశారు. టీజర్ కూడా మీకు నచ్చుతుందని ఆశిస్తున్నాను. టీజర్ లోని లొకేషన్స్ మిమ్మల్ని ఆకట్టుకుంటాయి. త్వరలో ట్రైలర్ మీ ముందుకు తీసుకొస్తాం. అని చెప్పింది.దర్శకుడు చెందు ముద్దు మాట్లాడుతూ – మా చిత్ర టీజర్ చూసి మారుతి గారు ప్రశంసించారు. నా గత చిత్రంలాగే ఇందులో కూడా సరికొత్త స్క్రీన్ ప్లే చూస్తారు. ఒక మంచి కథను ఆసక్తికర కథనంతో, అందమైన లొకేషన్స్ తో, ఆకట్టుకునే మ్యూజిక్ తో తెరకెక్కించాను. ఇప్పుడొస్తున్న చిత్రాలతో పోలిస్తే ఖచ్చితంగా భిన్నంగా ఉంటుంది. ఫస్ట్ కాపీ రెడీగా ఉంది. వచ్చిన ఔట్ పుట్ తో సంతోషంగా ఉన్నాం. జూలై 21న సినిమాను మీ ముందుకు తీసుకొస్తున్నాం. తప్పకుండా కొత్త అనుభూతిని పంచే చిత్రమవుతుంది. అన్నారు.

# 'కీడా కోలా' నుంచి తరుణ్ భాస్కర్ లుక్



తన తొలి రెండు చిత్రాలతో బ్లాక్ బస్టర్ విజయాలను అందించిన యంగ్ అండ్ ట్యాలెంటడ్ దర్శకుడు తరుణ్ భాస్కర్ దాస్యం తన మూడో చిత్రంగా సరికొత్త క్రైమ్ కామెడీ మూవీ 'కీడా కోలా'తో చేస్తున్నారు. విజి సైన్మా బ్యానర్ పై ప్రొడక్షన్ నంబర్ 1 గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని భరత్ కుమార్, శ్రీపాద్ నందిరాజ్, ఉపేంద్ర వర్మ, శ్రీనివాస్ కౌశిక్, సాయికృష్ణ గద్వాల్, విజయ్ కుమార్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి నాయుడుగా తరుణ్ భాస్కర్ లుక్ ని రివిల్ చేశారు. చేతిలో గన్ నోట్లో సిగరెట్ తో వైలెంట్ గా కనిపించిన తరుణ్ భాస్కర్ లుక్ సర్ప్రైజ్ చేసింది. బ్యాక్ గ్రౌండ్ లో 'శ్వాస మీద ధ్యాస' అనే క్యాప్షన్ ఆసక్తికంగా వుంది. దీంతోపాటు ఈ చిత్రం టీజర్ రిలీజ్ డేట్ ని ఎనౌన్స్ చేశారు మేకర్స్. జూన్28 'కీడా కోలా' టీజర్ విడుదల చేస్తున్నారు. అలాగే తరుణ్ భాస్కర్ 'ఈ నగరానికి ఏమైంది' చిత్రం ఐదేళ్లను పురస్కరించుకుని జూన్ 29న ఎంపిక చేసిన థియేటర్లు ఉ క్లబ్‌లలో రీరిలీజ్ చేస్తున్నారు. "28న టీజర్ చూసి, 29న మీ గ్యాంగ్ తో కలిసి సినిమాకి రండి. చూసుకుందాం" అని మేకర్స్ తెలియజేశారు.

కీడా కోలా చిత్రానికి ఎజె ఆరోన్ సినిమాటోగ్రఫీ, ఉపేంద్ర వర్మ ఎడిటర్, ఆశిష్ తేజ పులాల ఆర్ట్ డైరెక్టర్.

Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950